

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 417 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 10 మే 2025 | వెల : 4/-


# 'ఆకాశ్' క్షిపణి

## పాకిస్థాన్‌పై ఉరుమై.. భారత ఆర్మీకి తురుపై..

పాకిస్థాన్ డ్రోన్ దాడులను తిప్పికొట్టడంలో ఆకాశ్ క్షిపణి వ్యవస్థదే కీలక పాత్ర!

డ్రోన్స్‌తో చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

ఆకాశ్‌ను సమర్థవంతంగా ఉపయోగించిన భారత్.. పెద్ద ఎత్తున ఆకాశ్ మిసైల్స్ మోహరింపు



## జమ్మూ కాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం



పాక్ కాల్పుల్లో మృతి చెందిన జవాన్ మురళీ నాయక్

మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండా

కల్లితండాకు మురళీ నాయక్ పార్థివదేహం

2లో

## దెబ్బ మీద దెబ్బ..
## భారత్ దాడులతో పాక్ బెంబేలు

తెహ్రీక్ఇ–తాలిబన్ దాడుల్లో 20 మంది పాక్ సైనికులు హతం

షెహబాజ్ పిరికిపంద అంటూ పాక్ ఎంపీలు ఆగ్రహం

పార్లమెంటులో మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్న అధికార పార్టీ ఎంపీ అయిన ఇక్బాల్

2లో

## తప్పుడు ప్రచారాల్లో పాక్ ఆరితేరింది

- పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశా
- ఒక ఏడీ రాడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు భారత్ వెల్లడి
- పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోంది
- విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

## అమల్లోకి పౌర రక్షణ చట్టం



- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పౌర రక్షణ చర్యలను పెంచాలని ఉత్తర్వులు
- అత్యవసర సేకరణ కోసం పౌర రక్షణ నియమాల కింద అత్యవసర అధికారాలను ఉపయోగించాలి
- భారత భూభాగాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది



## తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయి

- భారత్–పాక్ ఉద్రిక్తతలు.. నిత్యావసర నిల్వలపై కేంద్రం కీలక ప్రకటన!
- దేశంలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల కొరత లేదు
- కేంద్రం ప్రజలకు హామీ ఇచ్చింది.
- అన్ని నగరాల్లో ఈ వస్తువుల సరఫరాను స్థిరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నాం

# నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళం ఇవ్వండి

- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కోరిన సీఎం రేవంత్
- నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విరాళం ఇవ్వాలని సీఎం రేవంత్ సూచన
- ఒక నెల వేతనం ఇవ్వాలని కోరిన సీఎం
- ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం ముందుకు రావాలని సీఎం విజ్ఞప్తి



హైదరాబాద్:

భారత్– పాకిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పాక్ దుస్సాహసాలపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి అండగా నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. ఇందుకోసం ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. తనవంతుగా తన ఒకనెల వేతనం విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విరాళాన్ని ప్రకటించనున్నారు. మరోవైపు అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, - మిగతా3లో



## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం స్పెషల్ రైట్స్

- అవసరమైతే వారిని కూడా రంగంలోకి!!
- ఆర్మీ చీఫ్‌కు కేంద్రం అధికారాలు
- అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించండని సూచనలు

## భారత్ - పాక్ వార్..
## తెలుగు రాష్ట్రాల్లోని ఆ ప్రాంతాల్లో హైఅలర్ట్

సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు

ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని పోలీసులు

ఆరు హైఅలర్ట్ జోన్లలో అక్టోపస్, లా అండ్ అండ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి



హైదరాబాద్

భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ తెలుగు రాష్ట్రాల్లోని 14 ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, కూకట్‌పల్లి, నాంపల్లి, హైదరాబాద్ సెంట్రల్ బస్‌స్టేషన్, ట్యాంక్‌బండ్‌తో పాటు ఏపీలోని తిరుమల, విశాఖ ఆర్కే బీచ్, విజయవాడ రైల్వేస్టేషన్, విజయవాడ బస్‌స్టాండ్, ఎంజీ రోడ్‌లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. హైదరాబాద్ అంతా కూడా అలర్ట్ జోన్‌లో ఉంది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ కొనసాగుతోంది. డీజీ స్థాయి అధికారి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలోనే సూచనలు వెళ్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని ఆరు హైఅలర్ట్ జోన్లలో అక్టోపస్, లా అండ్ అండ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాయి. - మిగతా3లో

# ‘ఆకాశ్’ క్షిపణి



ఎల్ఓసీ వెంబడి కొద్ది రోజులుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న దాయాది దేశం పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపిస్తోంది. తమ అమ్ములపొదిలోని ఆయుధాలతో చెక్ పెడుతోంది. డ్రోన్స్‌తో చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. అయితే వాటిలో ఆకాశ్ క్షిపణి వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. పాక్ డ్రోన్లను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించినంత పని చేస్తుంది మన మేడ్ ఇన్ ఇండియా ఆకాశ్ క్షిపణి వ్యవస్థ.

**ఆకాశ్‌ను సమర్థవంతంగా ఉపయోగించిన భారత్**

ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వాయు రక్షణ వ్యవస్థ ఆకాశ్ పాక్ డ్రోన్ దాడులను అడ్డుకోవడంలో కీలకంగా నిలిచిందని రక్షణ శాఖ అధికారులు తాజాగా తెలిపారు. “భారత లక్ష్యాలపై పాకిస్థాన్ చేసే డ్రోన్స్ దాడులను తిప్పికొట్టడంలో ఆకాశ్ గగనతల క్షిపణి వ్యవస్థను భారత సాయుధ దళాలు సమర్థవంతంగా ఉపయోగిస్తున్నాయి. భారత సైన్యం, వాయుసేన రెండు కూడా పాక్ సరిహద్దు వెంబడి ఆ క్షిపణి వ్యవస్థను కలిగి ఉన్నాయి” అని రక్షణ శాఖ అధికారులు చెప్పారు.

**ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఒక మైలురాయి**

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, భూమి మీద నుంచి నేరుగా బహుళ లక్ష్యాలను మీడియం రేంజ్‌లో ఛేదించగలదు. రియల్ టైమ్ దాడులను కూడా వెంటనే గుర్తించి ప్రత్యర్థి ఎత్తులను ఆకాశ్ మిస్సైల్ సమర్థవంతంగా తిప్పికొట్టే సత్తా కలిగి ఉంది. అయితే ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఒక మైలురాయిగా నిలుస్తోంది.

**పెద్ద ఎత్తున ఆకాశ్ మిసైల్స్ మోహరింపు**

దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించి, శత్రువుల ప్రయత్నాలను విఫలం చేసేందుకు ఆకాశ్ క్షిపణి వ్యవస్థ నిరంతరం సన్నద్ధంగా ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఆకాశ్ మిస్సైల్స్‌ను సమస్యాత్మక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మోహరించినట్లు చెప్పాయి. వాటితో భారత సైన్యం 50కి పైగా పాకిస్థాన్? డ్రోన్‌లను కూల్చివేసిందని వెల్లడించాయి. అయితే ఆకాశ్ క్షిపణి ఒకేసారి ఒకటికి మించి దూసుకొచ్చే మిస్సైళ్లు గానీ, డ్రోన్లను గానీ నేలకూల్చగలుగుతుంది. రియల్- టైమ్ మల్టీ సెన్సార్డ్ డేటా ప్రాసెసింగ్, దాడి తీవ్రతను అంచనా వేయగలదు. ఏ దిశ నుంచి దాడులు సంభవించినా ఒకేసారి చేధించగలదు. డ్రోన్లను చిత్తుచేయడంలో ఆకాశ్ వందశాతం స్ట్రైక్ రేట్ అందుకునే అవకాశాలు ఉన్నాయి.

‘ఆకాశ్’ క్షిపణి ఫీచర్లు
రేంజ్- 25-30 కి.మీ , 70 కి.మీ వరకు
కవరేజ్- 30 మీ నుంచి 20 కి.మీ
స్పీడ్- సూపర్‌సోనిక్
వార్‌హెడ్- సుమారు 60 కిలోల బరువు
గైడెన్స్ సిస్టమ్- దశలవారీగా కమాండ్ గైడెన్స్
రాడార్- రాజేంద్ర రాడార్ (లక్ష్య సాధన, కోసం)
లాంచ్ ప్లాట్‌ఫామ్- మొబైల్ లాంచర్లు (ట్రక్ లేదా వాహనాలు)
టార్గెట్- డ్రోన్లు, ఫైటర్ జెట్‌లు, హెలికాప్టర్లు, క్రూయిజ్ క్షిపణులు

# జమ్మూ కాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం

**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యారు. వీర జవాన్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా. మే 10 శనివారం వీరజవాన్ పార్థివదేహం స్వగ్రామానికి చేరుకోనుంది. దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండ లానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా కేవలం ఉగ్రవాద స్థావరాలపై మాత్రమే దాడి చేశారు..పాక్ సైనికులకు కానీ, పాక్ పౌరులపై కానీ ఎలాంటి దాడి చేయలేదు. ఉగ్రవాదులకు తమకు సంబంధం లేదన్న పాకిస్తాన్ వక్రబుద్ధిని బయటపెట్టింది. ఉగ్రమూకపై భారత్ దాడి చేస్తే...తిరిగి వంకరబుద్ధి చూపిస్తూ భారత సరిహద్దు ప్రాంతాలపై క్షిపణి, డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పాక్ జరిపిన దాడుల్లో తెలుగు జవాన్ వీర మరణం పొందారు. మృతిచెందిన జవాన్‌ను సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్‌గా గుర్తించారు. మే 08 గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయినట్టు సమాచారం. మే 10 శనివారం స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం రానుంది. వీర జవాన్ మురళీ నాయక్ సోమందేపల్లి మండలం నాగినాయని చెరువుతండాలో పెరిగారు. సోమందేపల్లి విజ్ఞాన్ స్కూల్‌లో విద్యాభ్యాసం సాగింది. వీర జవాన్ మృతితో ఆయన కుటుంబం శోకసంద్రంలో ఉంది. యుద్ధభూమిలో కన్నుమూసిన మురళీనాయక్ శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిల ఏకైక సంతానం

**14 మందిని చంపాడు**




మురళీ నాయక్ తండ్రి శ్రీరాం నాయక్ కొన్ని కీలక విషయాలను చెప్పారు. తన కుమారుడు చనిపోయేముందు పాకిస్థాన్ శత్రువులు దేశంలోకి అడుగుపెట్టకుండా అడ్డుకుని వీరమరణం పొందాడని తెలిపారు. 14మంది శత్రవుల్ని కాల్చి చంపినట్లు స్థానికులతో కలిసి వివరించారు. ఆయన మాటల్లోనే.. ‘మురళీ నాయక్ రెండేళ్ల క్రితం ఉద్యోగంలో చేరాడు.. 2022 నవంబర్ 8న అగ్నివీర్ రిక్రూర్ట్‌మెంట్‌లో సెలక్ట్ అయ్యాక ఉద్యోగంలో చేరాడు.. నాలుగేళ్లు అగ్రిమెంట్ ఉంది.. మురళీనాయక్ 2026 నవంబర్‌లో ముగిసేది. ఇవాళ ఆర్మీవాళ్లు నా భార్యకు ఫోన్ చేశారు.. ఆమెకు హిందీ అర్థం కాలేదు. అప్పుడు మురళీ గురించి మాట్లాడుతున్నారని నాకు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చింది. రాత్రి ఫైరింగ్ జరిగింది.. మురళీనాయక్ చనిపోయారని నాతో చెప్పారు. కాల్పుల జరిగిన సమయంలో 14మందిని మురళీనాయక్ చంపాడని.. వాళ్లను ఎటాక్ చేసిన తర్వాత వెనక్కు తిరిగి వస్తున్న సమయంలో మురళీని ఎటాక్ చేశారనో నాతో ఆర్మీ వాళ్లు అన్నారు. ఇటీవల మురళీనాయక్‌ను ఆర్మీ పంజాబ్ నుంచి జమ్మూ కాశ్మీర్‌కు తీసుకెళ్లింది’ అని వివరించారు. 14మంది శత్రువుల్ని మట్టుబెట్టిన తర్వాత అక్కడ ఎవరూ లేరనుకుని వెనుదిరిగిన సమయంలో ఇదంతా జరిగిందని చెబుతున్నారు. మురళీ నాయక్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురళీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీ మురళీ నాయక్ వీర మరణాన్ని జాతి మరచిపోదన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ‘ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన భారత జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారు. ఈ వీరుడి తల్లితండ్రులు శ్రీమతి జ్యోతి బాయి గారికి, శ్రీ శ్రీరామ్ నాయక్ గారికి, ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుంది’ అని ప్రకటన విడుదల చేశారు.మురళీ నాయక్ తల్లిదండ్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి సీఎం వారిని పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది అయినా.. ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వారిని కోరారు.

# అమల్లోకి పౌర రక్షణ చట్టం

**న్యూఢిల్లీ :** పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతూండటంతో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా 1968 పౌర రక్షణ చట్టం మరియు నియమాల ప్రకారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పౌర రక్షణ చర్యలను పెంచాలని ఉత్తర్వులు జారీ చేసింది. అత్యవసర సేకరణ కోసం పౌర రక్షణ నియమాల కింద అత్యవసర అధికారాలను ఉపయోగించాలని సూచించింది. ఈ మేరకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ వెళ్లింది. 1968 పౌర రక్షణ నియమాలలోని సెక్షన్ 11, ఇతర అంశాలతో పాటు శత్రు దాడి జరిగినప్పుడు కీలకమైన సేవల నిర్వహణను నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తుంది. 1968లో భారత పార్లమెంటు ఆమోదించిన పౌర రక్షణ చట్టం శత్రు దాడులు లేదా విపత్తుల నుండి పౌరులు, ఆస్తులు, భారత భూభాగాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ చట్టాన్ని మే 24, 1968న ఆమోదించారు. యుద్ధం, బాహ్య దాడి, అంతర్గత అశాంతి, ఇతర శత్రు దాడుల నుండి పౌరులు, ఆస్తులు, భారత భూభాగాన్ని రక్షించడం ఈ చట్టం ఉద్దేశం. బ్లాక్‌అవుట్ చర్యలు, ప్రమాదకర పదార్థాల నిల్వ మరియు ఉపయోగం. వైద్య సహాయం, ఆహార సరఫరా, ఇతర అవసరమైన సేవలు , స్థానిక అధికారులను రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం వంటివి ఉన్నాయి. పౌర రక్షణ కార్ప్స్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఒక కంట్రోలర్ నియమిస్తుంది. దాడి సమయంలో లైట్లను నియంత్రించడం, అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి చర్యలు, జనాభాను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఖాళీ చేయించిన వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం., శిక్షణ , సన్నద్ధత కోసం అభ్యాసాలు నిర్వహిస్తారు. ఈ అభ్యాసాల సమయంలో ఆస్తి లేదా వ్యక్తుల కు నష్టం జరిగితే, పరిహారం చెల్లిస్తారు. ఈ రెగ్యులేషన్లు కార్ప్స్ సభ్యుల నియామకం, శిక్షణ, విధులను నిర్దేశిస్తాయి. సైనిక బలగాలు, పోలీసు, లేదా ఇతర నిర్దిష్ట సేవలలో లేని వ్యక్తులు సాధారణంగా అర్హులు అవుతున్నారు. ఈనీటీఎ ం ద్వారా దరఖాస్తు చేయాలి. నమోదు సమయంలో ప్రమాణం చేయాలి. విధి నిర్వహణ సమయంలో గాయాలు లేదా ఆస్తి నష్టం జరిగితే, నిర్ణీత పరిహారం చెల్లించబడు తుంది. సభ్యులు కనీసం రెండు వారాల నోటీసుతో రాజీనామా చేయవచ్చు. 1960లలో భారత దేశం బాహ్య దాడుల , అంతర్గత అశాంతుల నేపథ్యంలో, పౌర రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి ఈ చట్టం తెచ్చారు. 1970లలో, ఈ చట్టం పౌరులను సమీకరించడం లో విజయవంతమయింది. కార్ప్స్ సభ్యులకు విధి సమయం లో గాయాలు లేదా నష్టం జరిగితే, నిర్దిష్ట నిబంధనల ప్రకారం పరిహారం ఇస్తారు. అయితే చట్ట ఉల్లంఘనకు 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధిస్తారు.

# తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ ప్రజల భద్రత కోసం భారత ప్రభుత్వం పలు కీలక చర్యలు తీసుకుంటోంది. ఎటువంటి పరిస్థితులు వచ్చినప్పటికీ.. దేశంలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల కొరత లేదని.. తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని హామీ ఇచ్చింది. పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి కీలకమైన ఆహార పదార్థాల ధరలు నియంత్రణలో ఉండేలా నిశితంగా పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని నగరాల్లో ఈ వస్తువుల సరఫరాను స్థిరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపాయి. ఈ విషయంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ఆహార కార్యదర్శులు, ఇతర కీలక వాటాదారులతో సమావేశాలు నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. నిత్యావసరాల ధరలు పెంచడం, నిల్వలను దాచడం వంటివి నివారించడానికి వ్యాపారులు, సరఫరాదారులపై నిఘా ఉంచాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.

**నిత్యావసర సరకుల నిల్వపై చండీగఢ్‌లో నిషేధం**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న సమయంలో సరిహద్దు జిల్లాల పట్ల కేంద్రం మరింత శ్రద్ధ వహిస్తోంది. ఇందులో భాగంగా చండీగఢ్‌లో నిత్యావసర సరకుల నిల్వపై అధికారులు నిషేధం విధించారు. వ్యాపారులందరూ తమ వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని మూడు రోజుల్లోపు ఆహార, సరఫరాల శాఖకు తెలియజేయాలి ఆదేశాలు జారీ చేశారు. దేశంలో ఉద్రిక్తతలు నెలకొంటున్న సమయంలో ఇదే అదునుగా భావించి కొందరు వ్యాపారులు, సంస్థలు పెట్రోల్, డీజిల్ సహా ఇతర నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సరిహద్దు రాష్ట్రాల ప్రజలు పెద్ద మొత్తంలో నిత్యావసర వస్తువులను నిల్వ చేసుకుంటుండడంపై పంజాబ్ సీఎం భగవంత్ మాన్ స్పందించారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రశాంతంగా ఉండాలని సూచించారు. దేశంలో సరిపడా నిత్యావసరాల లభ్యత ఉందని.. అక్రమ నిల్వలు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

## దెబ్బ మీద దెబ్బ.. భారత్ దాడులతో పాక్ బెంబేలు

పాకిస్థాన్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఒక్క పక్క భారత ఆర్మీదాడులతో పాక్ బెంబేలెత్తిపోతుండగా.. మరో పక్క బీఎల్ఏ దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తెహ్రిక్ఇ-తాలిబన్ దాడుల్లో 20 మంది పాక్ సైనికులు హతమయ్యారు. ఇదిలా ఉండగా, పాక్ ప్రధానిని ఆ దేశ ఎంపీలు టార్గెట్ చేశారు. పాక్ పార్లమెంట్ సాక్షిగా ప్రధాని షెహబాజ్‌పై విమర్శలు గుప్పించారు. షెహబాజ్ పిరికిపంద అంటూ పాక్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత సైన్యం దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్తాన్‌లో సామాన్యులతో పాటు చట్టసభల సభ్యులు కూడా బెంబేలెత్తిపోతున్నారు. సైనిక రిటైర్డ్ మేజర్, సీనియర్ ఎంపీ అయిన తాహిర్ ఇక్బాల్ ఆ దేశ పార్లమెంటులోనే ఏకంగా ఏడ్చేశారు. అధికార పార్టీ ఎంపీ అయిన ఇక్బాల్.. పార్లమెంటులో మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, ఇస్లామాబాద్‌లోని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ ఇంటి సమీపంలో భారత్ దాడులకు దిగింది. దీంతో తన నివాసం నుంచి పాక్ ప్రధాని పరారైనట్లు సమాచారం. హెచ్‌క్యూ-9పీ, హెచ్‌క్యూ-9బీఈ, ఎఫ్ డీ- 2000, హెచ్‌క్యూ-16ఎఫ్ఈ గగనతల రక్షణ వ్యవస్థలపై పాక్ ఆధారపడుతోంది. వీటితోపాటే పాతతరం ఎల్‌వై-80, ఎఫ్ఎం-90 రకాలూ ఎంతోకొంత పాక్‌కు సాయపడుతున్నాయి. 40 కిలోమీటర్ల స్థాయిలో లక్ష్యాలను ఛేదించడానికి ఎల్‌వై-80ను పాక్ వాడుతోంది. మే 7వ తేదీ అర్థరాత్రి దాటాక భారత్ చేసిన దాడిలో హెచ్‌క్యూ-16 వ్యవస్థ నాశనమైంది. చైనా నుంచి 2021లో హెచ్‌క్యూ-9పీ దీర్ఘశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థను దిగుమతి చేసుకుంది. తమ గగనతలంలోకి వచ్చిన శత్రు క్షిపణులను 125 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి నేలమట్టంచేయగలదు. యుద్ధ విమానాలనూ అడ్డుకోగలదు.

## తప్పుడు ప్రచారాల్లో పాక్ ఆరితేరింది



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్‌లోని ప్రార్థన స్థలాలనూ పాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని విమర్శించారు.

**4 గగనతల వ్యవస్థలపై భారత్ దాడి..**

“భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్ష్యంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుంది”

**పాక్ మిలిటరీ పోస్ట్ ధ్వంసం..**

“నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచుకున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనం” అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు విక్రమ్ మిస్రీ తెలిపారు. నేడు అంతర్జాతీయ ద్రవ్యనిధి (%×వీఖీ%) సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం స్పెషల్ రైట్స్



పాకిస్థాన్ పన్నాగాలకు చెక్ పెట్టేందుకు భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్ర ప్రభుత్వం మరిన్ని అధికారులను కట్టబెట్టింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించడంతో దాయాది దేశం మరో కుతంత్రానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాక్ ఎత్తులను చిత్తు చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.

**సిద్ధంగా ఉండాలని సూచన**

అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. టెరిటోరియల్ ఆర్మీలోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు ఆర్మీ చీఫ్‌కు అధికారం కల్పించింది కేంద్రం. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది. అయితే ఇప్పటి వరకు టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది పలు సందర్భాల్లో యుద్ధాల్లో పాల్గొన్నారు. 1962, 1965, 1971ల్లో జరిగిన యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవ కార్యక్రమాలు చేశారు. ఇటీవల కేరళలో వరదలు వచ్చిన సేవలు అందించిన మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారే.

**ధోనీ, సచిన్, అనురాగ్**

ఆ జాబితాలో మోహన్ లాల్‌తోపాటు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, భారత మాజీ దిగ్గజం కపిల్ దేవ్, బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్, అథ్లెట్ అభినవ్ బింద్రా సహా పలువురు సెలబ్రిటీలు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. అయితే కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు క్యాంటీన్, మెడికల్, ఎల్‌టీ అలవెన్సులు అందిస్తుంది కేంద్ర ప్రభుత్వం.

**దాదాపు 50 వేల మంది!**

టెరిటోరియల్ ఆర్మీ గురించి ఒక్క చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్ అని చెప్పవచ్చు. ఇందులోని వారికి అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఉంటుంది. వారంతా బయట తమ పనులు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు అలా ఉన్నట్లు సమాచారం. టెరిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు ఇప్పటికే శౌర్య, విశిష్ట పురస్కారాలను కూడా అందుకున్నారు.

# 13 న చార్మినార్‌లో హెరిటేజ్ వాక్



**హైదరాబాద్ :** తెలంగాణలో మిస్ వరల్డ్ 2025 పోటీల నిర్వహణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా హైదరా?బాద్ బ్రాండ్ వ్యాల్యూ ఓ రేంజ్ లో పెరుగనుందని రాష్ట్ర ప్రభుత్వం కోటి ఆశలు పెట్టుకుంది. ఈ క్రమంలో ప్రపందేశాల దృష్టి భాగ్యనగరంవైపు మళ్లించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకెళుతోంది. తాజాగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ రోడ్లపై మిస్ వరల్డ్ ప్రతినిధి బృందం హెరిటేజ్ వాక్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మినార్ , లాడ్ బజార్ లతోపాటు ఇక్కడ సాంస్కృతిక వైభవాన్ని,వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు. 120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను లైవ్ లో చూసేందుకు ఈవెంట్ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేసింది.చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.నిజాం పాలనలో వెలసిన లాడ్ బజార్ కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడ అదనపు ఆకర్షణగా చెప్పవచ్చు. ప్రతీ ఏటా పెళ్లిళ్ల సీజన్ లో ఈ లాడ్ బజార్ లో ఇసుకవేస్తే రాలనంతగా జనం పోటెత్తుతారంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి. ఈ బజార్ కు హస్తకళా హబ్ గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి సాంప్రదాయిక హస్త, శిల్పకళ వస్తువులు ఇక్కడ లభిస్తాయి. లాడ్ బజార్ వీధుల్లో అత్తర్ సువాసనలు ఓ అద్భుతం, ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్ కి ప్రతీకగా నిలిచింది. ఓల్డ్ సిటీ యొక్క ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక ఆనవాళ్లు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్దులను ముగ్ధులను చేస్తాయి.1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండో–ఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు "హార్ట్" గా ఉంది. మినార్లపై నుండి చూస్తే ఓల్డ్ సిటీ వీధులు, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి.ఇది నిజాం కాలం నుండి నేటి వరకు హైదరాబాద్ కు తిరుగులేని ఐకాన్ గా నిలిచింది. చార్మినార్ వీధుల్లో 120 దేశా?లకు పైగా మిస్ వరల్డ్ ప్రతినిధులు హెరిటేజ్ వాక్ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సాధారణ రోజుల్లో సైతం సమస్యాత్మక ప్రాంతం కావడం, అందులోనూ ప్రస్తుతం ఇండియా,పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న నేధపద్యంలో ఓల్డ్ సిటీ హెరిటేజ్ వాక్ పై తెలంగాణ పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిసారించింది.ఇప్పటికే హైదరాబాద్ కు ఉగ్రవాదుల నుండి దాడుల ముప్పు పొంచి ఉండటంతో , తే?డా వస్తే ప్రపంచ దేశాల ముందు హైదరాబాద్ తోపాటు దేశ ఖ్యాతి దెబ్బతినే అవకాశం ఉండటంతో ప్రభుత్వం హెరిటేజ్ వాక్ ను సీరియస్ గా తీసుకుంది. మిస్ వరల్డ్ ప్రతినిధులు వాక్ చేసే ప్రాంతాన్ని ఇప్పటి నుండి పోలీసులు క్షున్నంగా పరిశీలిస్తున్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై నిఘాపెట్టారు. హెరిటేజ్ వాక్ కు 24 గంటల ముందునుండే భద్రతా బలగాలు హెరటేజ్ వాక్ జరిగే ప్రాంతాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకోనున్నాయి. మొత్తంగా ఓల్డ్ సిటీలో 120దేశాల ప్రతినిధులు వాక్ ఉత్కంఠగా మారింది.

# అడ్డగోలు అబార్షన్లు



**నల్గొండ :** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఆర్ఎంపీ క్లినిక్లు, అనుమతి లేని రక్త పరీక్షా కేంద్రాలు.. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి. విచ్చలవిడి వైద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.పరిధి దాటి వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీలు పేదల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్ఎంపీ బోర్డుతో కొందరు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన వారు రోజుల తరబడి వచ్చీరాని వైద్యం చేస్తున్నారు. రోగి ప్రాణాలకే ప్రమాదం వచ్చేలా వ్యవహరిస్తున్నారు.లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం. ఈ పరీక్షలు నిర్వహించినట్టు తేలితే కఠినశిక్షలు అనుభవించక తప్పదు. అందుకే వైద్యు లు ఈ పరీక్షలు చేయడానికి నిరాకరిస్తుంటారు. పుట్టబోయే బిడ్డ ఆడా..మగా అన్నది తెలుసుకోవడానికి ప్రయత్నించడం కూడా నేరం. ఈ విషయంలో డాక్టర్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. ఎవరు ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా పుట్టబోయే బిడ్డడఆడా మగా అన్నది వెల్లడించరు.కానీ కొందరు అక్రమార్కులైన డాక్టర్లు మాత్రం దీన్నో ఆదాయవనరుగా చూస్తున్నారు. పుట్టబోయేది అమ్మాయి అని తేలితే కమిషన్లకు కక్కుర్తి పడి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మంది వైద్యరంగంలో మాఫి యాగా ఏర్పడి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు కన్నీళ్లు హడావుడి చేస్తున్నారు. తర్వాత చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా పట్టణ కేంద్రం లింగ నిర్ధారణకు, అబార్షన్లకు కేరాట్‌గా మారింది. ఆస్పత్రులు భ్రూణ హత్యలకు ప్రసిద్ధి చెందాయి. ఇటీవల తిరుమలగిరి సాగర్ ప్రాంతంలోనూ లింగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. కొంతమంది ఆర్ఎంపీలు మీడియేటర్లుగా ఉంటూ ఈ దందా సాగిస్తున్నారు.అబార్షన్ చేయటానికి ఒక్కొక్కరి నుంచి రూ.25వేలు వసూలు..లింగ నిర్ధారణ పరీక్షలు చేసి..అబార్షన్ సాగర్ నియోజకవర్గ హాలియా పట్టణ కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్ఎంపీలు వైద్యులుగా కన్నా కమిషన్ ఏజెంట్లగానే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఇక్కడ జరిగే మరో దారుణం.. కొన్నిసార్లు స్కానింగ్లో అమ్మాయన్న విష యం స్పష్టంగా తేలకపోయినాడఅబార్షన్ డబ్బుల కోసం గర్భస్థ శిశువు అమ్మాయే అని చెబుతున్నారు కొందరు వైద్యులు.అబార్షన్ పూర్తయ్యాక అసలు విషయం తెలిసినా తల్లిదండ్రులు ఏం చేయలేక తేలుకు ట్టిన దొంగల్లా ఉండిపోతున్నారు. ఆడపిల్లా? మగపిల్లాడా అని చెప్పటానికి కోడ్ లాంగ్వేజ్..అసలు లింగనిర్ధారణ చేయడం, ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా.. ఆర్ఎంపీల మధ్య వర్తిత్వం లేకుండా వచ్చే గర్భిణులకు లింగనిర్ధారణ పరీక్షలు జరిపినప్పటికీ పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అన్నది చెప్పరు.ఆర్ఎంపీ ద్వారా వస్తే మాత్రండపుట్టబోయేది ఎవరో తెలుసుకోవడం చిటికెలో పని. అయితే ఇది చట్టరీత్యా నేరం కాబట్టిడఎవరూ నేరుగా మాట్లాడుకోరు. ఎలాంటి వైద్య పరమైన రసీదులూ ఉండవు. పుట్టబోయేది ఎవరో తెలుసుకునేందుకు డాక్టర్లకు, రోగులకు మధ్య ఓ కోడ్ లాంగ్వేజ్ ఉంటుంది. చిటికెనవేలు చూపిస్తే అబ్బాయని, రెండు వేళ్లు చూపిస్తే పాప అన్నది అక్కడికి వచ్చిన అందరికీ అర్థమవుతుంది.ఆర్ఎంపీలు అనేకమంది ప్రయివేట్ నర్సింగ్ హోమ్లకు కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తూ భారీగా సంపాదిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఆడపిల్లంటే చిన్నచూపు, ప్రజల్లో అవగాహనారాహిత్యం వంటివి ఆర్ఎంపీలకు, అక్రమంగా డబ్బులు సంపాదిం చాలనుకునే డాక్టర్లకు వరంగా మారుతున్నాయి. వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై అరకొర నిఘా వేస్తున్నారునిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రి లపై నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. 'దొరికితేనే దొంగ.. లేకపోతే దొర..' అన్న చందాన ఆసుపత్రి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ మార్గం పట్టిన వైద్యులు, సిబ్బంది భ్రూణ హత్యలు చేసి శిశువులను చిదిమేస్తుంటే, ఆ అమానుషాన్ని ఆపాల్సిన వైద్యారోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ముడుపులకు ఆశపడుతున్నారు. దీంతో సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ కాసుల దందాలో భాగం అవుతున్న ఆర్ఎంపీలకు చెక్ పెడితే అక్రమ అబార్షన్ అపడమే కాదు నకిలీ వైద్యుల ఆగడాలను అరికట్టవచ్చంటున్నారు. పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే.దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సిని మాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్ల వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్‌కు అనుబంధంగా మెడిక ల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్దారణ పరీక్షలు చేసేస్తున్నారు.గ్రామాల లో ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు చాలా మందే ఉన్నారు. అసలు ఆర్ఎంపీల వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొనే వాళ్లు కూడా ఉన్నారు. దీనికి కారణం జిల్లాలో జనాభాకు తగ్గట్టు వైద్యు లు లేకపోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి దాకా అన్ని స్థాయిల్లో సరైన వైద్యం అందుబాటులో లేదు.ఇది నల్లగొండ జిల్లా లో ఆర్ఎంపీలకు కలిసి వచ్చింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికి ఓపిక లేక కొందరు... ప్రైవేటు ఆస్పత్రులంటే బిల్లులకు జడిసి ఇంకొందరు ఊళ్లలో అందుబా టులో ఉండే ఆర్ఎంపీల దగ్గరే వైద్యం చేయించుకుంటున్నారు. ఇదే అదునుగా వారు రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు.పట్టణాల్లో ఉండే ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో.. వైద్యులతో కుమ్మక్కయి ఫలానా ఆస్పత్రికి వెళ్లండ ని రోగులను పంపిస్తున్నారు. ఆర్ఎంపీలు పంపిన రోగి వద్ద నుంచి ఆ ఆస్పత్రులు పరీక్షలు, స్కానింగ్లు అంటూ రూ.వేలకు వేలు గుంజుతున్నాయి. అందులో కొంతమొత్తం వీరికి కమీషన్గా చెల్లిస్తున్నాయి. ఆర్ఎంపీలు, ప్రైవేటు ఆస్పత్రుల వ్యాపారం మూడు పూవులు, ఆరుకాయలుగా సాగుతోంది.పట్టణాల్లో ఆస్పత్రి యాజమాన్యాలు ఓ నలుగురు పీఆర్వోలను నియమించుకుని, ఊరూరా తిరిగి గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలను కలిసి సంబంధాలు పెట్టుకుంటు న్నాయి. రోగులను తమ ఆస్పత్రులకు పంపేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. వీటినే 'రెఫరల్' అంటారు.వీళ్లు పంపే రోగుల నుంచి వసూలు చేసే బిల్లుల్లో 30 నుంచి 40 శాతం ఆర్ఎంపీలకు రెఫరల్ చార్జీలుగా ఆస్పత్రి యాజమాన్యాలు ముట్టజెపుతున్నాయి. ఈ డబ్బుకు అలవాటు పడిన ఆర్ఎంపీలు అవసరం ఉన్నా లేకపోయినా తమ వద్దకు వచ్చే రోగులను పట్టణా ల్లోని ఆస్పత్రులకు పంపించడం మామూలైంది. ఈ మెడికల్ దందాతో సామాన్యులు దగా పడుతున్నారు.

## నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళం ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీలు సైతం ముందుకు వచ్చి విరాళం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సీఎం సూచన మేరకు నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ విరాళం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ చంద్రమోహన్ తెలిపారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సైన్యానికి సంఘీభావంగా నిన్న సచివాలయం నుంచి ట్యాంక్ బండ్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు, యువత భారీగా పాల్గొన్నారు. పాకిస్థాన్ ఆగడాలకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, అమాయకులైన వారిని చంపిన ముష్కరులను, వారిని దన్నుగా ఉన్న పాక్ సైన్యానికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. మన సైన్యంతో పెట్టుకుంటే పాకిస్థాన్ నాశనం తప్పదని ఆయన హెచ్చరించారు

## భారత్ - పాక్ వార్..
## తెలుగు రాష్ట్రాల్లోని ఆ ప్రాంతాల్లో హైఅలర్ట్

-మొదటిపేజీ తరువాయి

పాక్ దాడుల నేపథ్యంలో టీటీడీ అధికారులను కేంద్ర హోంశాఖ అధికారులు అప్రమత్తం చేశారు. తిరుమల్లో తీసుకువాల్సిన భద్రతా చర్యలపై టీటీడీ అధికారులకు కేంద్ర హోం శాఖ అధికారులు పలు సూచనలను చేశారు. కేంద్రం ఆదేశాలు మేరకు తిరుమల్లో భద్రతను టీటీడీ మరింత పటిష్టం చేసింది. మరోవైపు భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో రాష్ట్రాలను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అప్రమత్తం చేస్తోంది. అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ లేఖ రాసింది. అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను సమర్థవంతంగా అమలు చేయడానికి పౌర రక్షణ నిబంధనల ప్రకారం అత్యవసర అధికారాలను ఉపయోగించాలని ఆదేశించింది. అలాగే దేశ వ్యాప్తంగా అన్ని పోర్టుల్లో భద్రత పెంచారు. భద్రతను రెండో లెవల్‌కు పెంచుతూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. భద్రతా పెంపు ఆదేశాలు వెంటనే అమలులోకి వస్తాయని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. పోర్టులు, షిప్పులు, టర్మినల్స్‌లో కేంద్రం భద్రతను పెంచింది.

**స్టేషన్లలో భద్రత పెంచాం: సెంట్రల్ రైల్వే సిపిఆర్వో శ్రీధర్**

భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో భద్రత పెంచామని సెంట్రల్ రైల్వే సీపీఆర్వో శ్రీధర్ అన్నారు. ఏబీఎన్–ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఉద్యోగుల సెలవులను రద్దు చేశామన్నారు. ఆర్పీఎఫ్, ఇంటెలిజెన్సీ పోలీసుల నిఘా పెంచామని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే నుంచి గుజరాత్, ఢిల్లీ, రాజస్థాన్ రూట్లల్లో రైళ్ళు యధావిధిగా నడుస్తున్నాయని అన్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్‌పై ప్రత్యేకంగా నిఘా పెట్టామని శ్రీధర్ వెల్లడించారు.

## బ్యాంకింగ్ నుంచి వ్యవసాయంలో...

**మహబూబ్ నగర్ :** నాగర్‌కర్నూలు జిల్లా చారుగొండ మండలం జూపల్లికి చెందిన రైతు రంగప్రసాద్‌కు 70 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రంగప్రసాద్ తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న విత్తులు విత్తాడు. అది ఏపుగా పెరిగింది. ఆ విత్తనాలు పక్కనే టొమాటో మొక్కలు కూడా నాటాడు. ఇలా టొమాటో, మొక్కజొన్న తోడూ నీడగా ఎదగసాగాయి. ప్రస్తుతం వేసవి కావడంతో పక్కనే ఏపుగా పెరిగిన మొక్కజొన్న మొక్కలు టొమాటో మొక్కలకు కొండంత అండగా నిలిచాయి. మాడుపగినే ఎండల నుంచి టొమాటో తోటను కాపాడుకోవటానికి రైతు రంగప్రసాద్ ఈ వినూత్న ఉపాయం ఇది. దూరం నుంచి చేసే ఎవరికైనా అది మొక్కజొన్న తోటలాగే కనిపిస్తుంది. కానీ దగ్గరికి వెళ్తే.. చేనంతా పచ్చగా టొమాటో పంట కనిపిస్తుంది.ఇలా వినూత్న పథంలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడితో మంచి లాభాలు గడిస్తున్న రంగప్రసాద్ గతంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్నతోద్యోగిగా పనిచేసేవారట. ఆయన నాలుగేళ్ల క్రితం ఉద్యోగం మనేసి సేంద్రియ వ్యవసాయం ప్రారంభించారు. తనకున్న 70 ఎకరాల పొలంలో ఐఫామ్స్‌ను స్థాపించారు. రకరకాల పండ్ల చెట్లు, కూరగాయలు, నాటుకోళ్లు, మేకలు ఇలా రకరకాల పంటలు పండిస్తున్నారు. అంతేనా.. గచ్చిబౌలిలో సొంతంగా స్టోర్ తెరచి తన పొలంలో పండిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయిస్తున్నారు.ఎండల దాటికి పంటలన్నీ ఎండిపోతున్న తరుణంలో రంగప్రసాద్ మాత్రం టొమాటో, క్యాబేజీ, బ్రకోలి, లెట్యూస్ వంటి పంటలు సాగుచేస్తున్నారు. అయితే ఆయన పండించే అన్ని పంటల్లోనూ ఉత్తర ? దక్షిణ వరుసలుగా మొక్కజొన్న విత్తులు నాటారు. ఇలా ప్రతి 30 రోజులకోసారి కొత్త కూరగాయల ప్లాట్‌లో మొక్కలు నాటుతూ ఏడాది పొడవునా కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయల మొక్కలను నాటేటప్పుడే మొక్కజొన్న విత్తులు కూడా వరుసల మధ్య విత్తుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైతే మధ్యలో 15 రోజులకోసారి కూడా మొక్కజొన్న విత్తుతామని, అందువల్లనే తన పంట ఎప్పుడు చూసినా రకరకాల ఎత్తుల్లో మొక్కజొన్న మొక్కలు పెరుగుతూ కనిపిస్తాయన్నారు. ఇవి ఏపుగా పెరిగి వాటికి పక్కన ఉన్న కూరగాయ మొక్కలకు నీడను, చల్లదనాన్ని అందిస్తుండటంతో ఎండను తట్టుకొనే శక్తి వస్తోందని అన్నారు. తక్కువ కాలంలో ఏపుగా పెరిగే మొక్కజొన్నతో 3 డిగ్రీల సెల్సియస్ మేరకు పొలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని.. ఫలితంగా కూరగాయల మొక్కలు సమృద్ధిగా పంటను అందిస్తాయని, ఇదే తన సృజనాత్మకత అని అంటున్నారు.

## స్లీపర్ సెల్స్‌పై డేగ కన్ను

**హైదరాబాద్ :** ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్‌పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్‌పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయిపహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికల జారీ చేశాయి. దాంతో.. కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయాలని, బలగాలు అప్రమత్తంగా ఆదేశించింది. ఈ క్రమంలోనే.. దేశంలో అలెర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్‌లో ముష్కర కర్కశకాండ వెనుక లోకల్ స్లీపర్‌సెల్స్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్లీపర్ సెల్స్ హెల్ప్ లేకుండా ఇలాంటి దాడి చేయడం అసాధ్యమని భద్రతా వర్గాలు కూడా భావిస్తున్నాయి.అందుకు అనుగుణంగానే.. ఉగ్రవాదులు.. వారికి సహకరించినవారి ఇళ్లపై భారత ఆర్మీ ఇప్పటికే ఉక్కుపాదం మోపింది. ఇప్పుడు ఏకంగా.. ఆపరేషన్ సింధూర్‌తో ఖూఐలోని ఐదు ఉగ్ర స్థావరాలతోపాటు పాకిస్తాన్‌లోని నాలుగు టెర్రర్ క్యాంపులపై ఎయిర్ స్ట్రైక్ చేసి పాక్ ఉగ్రమూకల పీచమణిచింది. అయితే, గతంలో దేశంలో ఎక్కడ ఉగ్ర కుట్రలు బయటపడ్డా వాటికి సంబంధించిన లింకులు హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్‌కు కనెక్ట్ అయిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.ఒకవైపు మిస్ వరల్డ్ పోటీలు.. మరోవైపు వార్ ఇండికేషన్స్‌తో హైదరాబాద్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఆపరేషన్ సింధూర్, అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సమీక్ష చేశారు. తెలంగాణలో భద్రత కట్టుదిట్టం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రధానంగా.. ఎయిర్‌పోర్ట్‌లు, విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రత పెంచాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా నిఘా వ్యవస్థ పటిష్టానికి ఆదేశించారు. కేంద్ర రక్షణ రంగ సంస్థల దగ్గర మరింత భద్రత పెంచాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన టూరిస్టులకు తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే.. అత్యవసర పరిస్థితి ఎదురైతే నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా ఆహార నిల్వలు తగినంత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెడికేటెడ్ మానిటరింగ్‌తో ఎప్పటికప్పుడు రిపోర్ట్‌లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణ నిర్ణయాలకు వీలుగా 24/7 అందుబాటులో అందుబాటులో ఉంటామని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. అటు.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిఘా వ్యవస్థ పనితీరును సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరోవైపు.. ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిస్థితులు, సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

# సంపాదకీయం

## కౌలు రైతుల ఆర్థిక ఇబ్బందులు!

మానవ మనుగడకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా పరిగణించే మనం, ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతును మాత్రం ఆర్థికంగా ఆదుకోలేకపోతున్నాం. సమస్యలకు కారణాలు ఏవైనా బలిపశువు మాత్రం రైతే. ప్రముఖ తెలుగు దినపత్రికల కథనాల ప్రకారం గత కొన్ని నెలల్లో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. అందులోను యువ కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం గమనిస్తున్నాం. ఒక వైపు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకోవాలని సూచిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం మరింత బాధాకరం. తగినంత వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గ్రామీణ యువత ఇలాంటి సంఘటనలు చాలా ప్రభావితం చేస్తాయి. రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అప్పుల భారం. ప్రభుత్వ అధికారికా లెక్కలైన 77వ జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ)-వ్యవసాయ గృహాల పరిస్థితి అంచనా -2018- 19 ప్రకారం దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల భారాన్ని మోస్తున్నాయి. అదే విధంగా, మన రాష్ట్రంలో 91.7 శాతం రైతు కుటుంబాలు అప్పులు బారినపడ్డాయి. ఇలా అప్పుల భారాన్ని తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందులోను కౌలు రైతులు సాధారణ రైతుల కంటే అధికంగా నష్టపోతున్నారు. దేశవ్యాప్తంగా సుమారుగా 22.804 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు అనగా మొత్తం సాగు కుటుంబాలలో 17.3% శాతం వ్యవసాయ కుటుంబాలు 13% వ్యవసాయ ప్రాంతాన్ని కౌలు రైతులు సాగుచేస్తున్నారు.

తెలంగాణ వ్యవసాయ గణన-2021- 22 ప్రకారం రాష్ట్రంలో 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం భూకమతాల సంఖ్య 70.60 లక్షలు కాగా, భూమిని లీజుకు తీసుకున్న కుటుంబాల శాతం: 12.7 (2018-19). అందులో సుమారుగా 90.1 శాతం కౌలు రైతులు నేరుగా స్థిరమైన డబ్బు చెల్లించి సాగు చేయడం ద్వారా పంటలో నష్టం వస్తే అప్పుతోపాటు వడ్డీ చెల్లించలేక అప్పుల బారినపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కౌలు రైతును ఆదుకోవడం ప్రభుత్వాల నైతిక బాధ్యత. ఆర్థిక నిచ్చెనలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తి కూడా సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే దేశ శ్రేయస్సు స్థిరంగా ఉంటుండి. కౌలు రైతుల సమస్యలు అనేక సంవత్సరాల నుండి కొనసాగుతున్నా ప్రభుత్వాలు కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నాయి. ప్రస్తుత దేశ కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చూస్తే కౌలు వ్యవసాయం అనేది ఒక ఆర్థిక అవసరం, ఇంతకు ముందు అనుకున్నట్లుగా భూస్వామ్య విధానానికి చిహ్నం కాదు. వ్యవసాయం అన్నది భూస్వాములకు, కాడెద్దులు లేదా ఎకరం భూమి ఉన్నా వారికే పరిమితం కాకూడదు. నేటి ఆధునిక వ్యవసాయ విధానంలో యాంత్రీకరణ పెరగడం వల్ల వ్యవసాయం చేసే వారి పరిధి పెరిగింది. సామాన్య వ్యవసాయ కూలి తన శారీరక వ్యవసాయ సామర్థ్యం వల్ల తనకు సెంటు భూమి లేకున్నా కౌలుకు భూమిని తీసుకుని వ్యసాయాన్ని చేయడానికి ముందుకొస్తున్నాడు. అయితే, భూమి లీజుపై చట్టపరమైన ఆంక్షలు విధించడం వల్ల సాగు సామర్థ్యాన్ని అనేక విధాలుగా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. అందులో ప్రధానంగా భూమి లీజుపై చట్టబద్ధమైన నిషేధం లేదా పరిమితులు వల్ల దేశంలోని చాలా రాష్ట్రాలలో దాచిన లేదా రహస్య కౌలుకు సాగుకు దారితీశాయి. అదే విధంగా కౌలు రైతులకు సంస్థాగత క్రెడిట్, బీమా, ఇతర ప్రభుత్వ సేవలకు దూరమవుతున్నారు. దానివల్ల రోజువారీ వ్యవసాయ పనులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నవి. అంతేకాకుండ, చాలా మంది భూయజమానులు తమ భూములను బీడుగా ఉంచడానికి ఇష్టపడుతున్నారు ఎందుకంటే తమ భూములను లీజుకు ఇస్తే భూమి హక్కును కోల్పోతారనే భయం ఉంది. ఈ నేపథ్యంలో, వివిధ రాష్ట్రాలలో ఉన్న వ్యవసాయ కౌలు చట్టాలను సమీక్షించి వేగవంతమైన గ్రామీణ పరివర్తన కోసం భూమి లీజును చట్టబద్ధం చేసి సరళీకరించాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధమైన అధికారిక కౌలు వ్యవసాయం దోపిడీకి దారితీస్తుందనేది ఇకపై నిజం కాదు. వాస్తవానికి కౌలు రైతుల బేరసారాల శక్తి కాలక్రమేణా గణనీయంగా మెరుగుపడడంతోపాటు గ్రామీణ ప్రజలకు నియమాలు, చట్టాలపై అవగాహన పెరిగి ప్రజాస్వామ్య ప్రక్రియల ద్వారా రాజకీయంగా మరింత శక్తివంతులుగా మారారు. అందువల్ల, ప్రస్తుతం ఉన్న భూమి లీజును చట్టబద్ధం చేయడం వలన కౌలుదారులకు కాలపరిమితి భద్రతను అందిస్తుంది. భూమి లీజుకు చట్టబద్ధత చేయడం వల్ల కౌలుదారు రైతులకు సంస్థాగత రుణాలు, బీమా, వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారు. దానితో సాగుకు ఎలాంటి ఆర్థికపరమైన అవరోధాలు లేకుండా పంటల ఉత్పత్తి మెరుగుపడుతుంది. భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం, సమానత్వాన్ని మెరుగుపరచడం కోసం 2016లో నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. నమూనా చట్టంలో లీజు ఒప్పందం వివరాలు, నిబంధనలు, షరతులు స్పష్టంగా పొందుపర్చి కౌలు రైతులను ప్రభుత్వ అందించే అన్ని రకాల సేవలకు అర్హులుగా చేసే విధంగా రూపొందించింది. అంతేకాకుండా, భూయజమానికి భద్రత కల్పిస్తూ కౌలు రైతు భూమిపై ఎటువంటి హక్కును పొందదు, దీర్ఘకాలం కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమి హక్కును పొందలేరని స్పష్టంగా పొందుపర్చడమే కాకుండా ఎలాంటి సమయంలోనైనా లీజును ముందుగా హెచ్చరించి రద్దు చేయవచ్చని, ఒకవేళ వివాదాలు ఏర్పడినచో ఎలా పరిష్కరించాలో కూడా నమూనా చట్టంలో పొందుపర్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం -2011ను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 క్రింద తెలంగాణ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం, 2011 గా స్వీకరించి కొనసాగుతున్నది. ఈ చట్టంలో లైసెన్స్ పొందిన భూమి సాగుదారు అంటే ఎవరు, రుణ అర్హత కార్డు జారీ చేసి ప్రభుత్వ ఆర్థిక సంస్థలు పంట రుణాన్ని మంజూరు చేయవచ్చు అన్న మౌలిక అంశాలను పొందుపర్చినప్పటికీ చాలా అంశాలను స్పష్టంగా నిర్వచించబడలేదు లేదా ప్రస్తావించబడలేదు. ఈ తరుణంలో ప్రస్తుతం ఉన్న చట్టాన్ని నేటి మన రాష్ట్ర సాగు పరిస్థితులకు అనుగుణంగా నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం ప్రకారం చాలా అంశాలను సవరించాలి. మన దేశంలో వ్యవసాయ భూముల రికార్డులను డిజిటలీకరణం చేయడానికి కేంద్ర ప్రభుత్వ కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను ఆమోదించింది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ద్వారా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించనుంది. అందులో అగ్రిస్టాక్ ద్వారా రైతుల పట్టిక, జియో రెఫరెన్సుతో కూడిన గ్రామా చిత్రాన్ని, పంటల విత్తిన పట్టిక రూపొందించి ప్రతి రైతుకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వనున్నారు. కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు అనుగుణంగా మన రాష్ట్రంలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ భూములను డిజిటలీకరణం చేయడానికి పూనుకున్నాయి. దీని ద్వారా రైతులకు ఉపయోగపడే అనేక రకాల సేవలను అందించడం సులువడంతో పాటు కౌలు రైతులు యజమానులు, ప్రభుత్వాల మధ్య కౌలుకు సంబంధిత సేవలు అందించడంలో సహాయపడవచ్చు. కౌలు రైతులను ఆదుకోవడంలో భూయజమాన్యులు కీలక పాత్ర పోషించనున్నారు. భూయజమానులు తమ భూములను కాపాడుకుంటూ కౌలు రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను అందించడంలో అన్ని విధాలా సహకరించినట్లైతే కష్టపడి పండించే కౌలు రైతును ఆదుకొని వారి సంక్షేమంలో సహాయపడినవాళ్లవుతారు. స్వాతంత్ర్యం సమయంలో 70 శాతం దేశ జనాభా వ్యవసాయ మీద ఆధారపడి జీవన కొనసాగించేది. 2024 నాటికి వ్యవసాయం మీద ఆధారపడే వారి సంఖ్య 46.1 శాతానికి చేరింది. మరోవైపు పెరుగుతున్న దేశ జనాభాకు సరిపడా ఆహార భద్రతా కల్పించడం రానున్న రోజుల్లో ప్రధాన సమస్యగా మారనుంది. ఈ తరుణంలో వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకునే వారిని ప్రోత్సహించడం ప్రభుత్వాల బాధ్యత. కౌలు రైతుల చట్టపరమైన భద్రత కల్పించి వారికి కూడా సాధారణ రైతులకు ప్రభుత్వాలు అందించే పథకాల సేవలను అందించినట్లైతే సేద్యం చేసేవారి సంఖ్య పెరుగుతుంది.

# మరో సామాజిక విప్లవం




చరిత్ర అన్ని వేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది. కారల్ మార్క్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే. 19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం, 20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం, ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు, ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం. ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కులగణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్‌సి, ఎస్‌టిల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి బిపి కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బిసి కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణనలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణనలో కులగణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది. జనగణనలో కులగణనకై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చినా కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుందని తోసిపుచ్చుతూ వచ్చింది. భాషా ప్రయోక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో భాష ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష ప్రయోక్త రాష్ట్రాల చరిత్రలు దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడా సంభవించలేదని చెప్పవచ్చు. అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడుకట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రెపార్టీదే.అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, కులగణన చేయడం జనగణనలో కులగణనకు మొదటిమెట్టుగా చెప్పవచ్చు. ఎన్‌డిఎ ప్రభుత్వం జనగణనలో కులగణనను వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది, ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డిఎంకె, ఎస్‌పి, ఆర్‌జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది. కులగణన చేయడమే కాదు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిదే. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణనకు వాగ్దానం చేయడం, రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం, బిసి సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కులగణన జరగడం, విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి. 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం బిసి సంఘాలు ఢిల్లీలో 'జంతర్ మంతర్' వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండోచ్చు. కర్ణాటక, తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలోపడి ఉండవచ్చు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు. 'ఒక వ్యక్తికి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార, సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక, ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక, ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి. సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించనినాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు. ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ వర్గాలైన బిపి ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూర లేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన, ఆర్థిక అసమానతలు, ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై దేశవ్యాప్తంగా బిసిలందరూ అసంతృప్తితో ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తగ్గడం, రానున్న బీహార్, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణనలో కులగణననే ప్రధాన ప్రచారాంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్‌గా వస్తున్న జనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు. జనగణనలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు. రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బిసి సమాజం నిశితంగా గమనించాలి. జనగణనలో కులగణన చేస్తే సరిపోదు. కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్థకత చేకూరుతుంది. రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.

# భారత స్వాతంత్ర్యానికి స్ఫూర్తి




ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగుబాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటుదార్లను ఓడించడంతో ముగిసింది. హత్యలకు పాల్పడిన వారికి తప్ప తిరుగు బాటులో పాల్గొన్న మిగతా వారందరికీ బ్రిటిషు ప్రభుత్వం 1858 నవంబరు 1 న క్షమాభిక్ష మంజూరు చేసింది. యుద్ధం ముగిసినట్లు ప్రకటించినది మాత్రం 1859 జూలై 8 నే. 1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫీల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. ఆయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయపరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్‌గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది. ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. జూన్ 20న గ్వాలియర్లో చివరి ముఖ్య పోరాటం జరిగింది. ఈ పోరాటంలో రాణీ లక్ష్మీబాయి మరణించింది. ఆయితే చెదురు ముదురు పోరాటాలు 1859 లో తిరుగుబాటు దారులను పూర్తిగా అణచివేసే వరకూ జరిగాయి. నానా సాహిబ్, రావ్ సాహిబ్ పరివారము, తాంతియా తోపే, రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి, కున్వర్సింగ్, బీహారులోని రాజపుత్ర నాయకుడైన జగదీష్ పూర్, ప్రాణ్ సుఖ్ యాదవ్ మరియూ రెవారి తదితరులు బ్రిటిష్ వారిని ఎదియించారు. 1857 తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య మలుపు. బ్రిటిషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దుచేసి విక్టోరియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రాయిని నియమించారు. ఈవిధంగా భారత దేశం నేరుగా బ్రిటిషు పాలనలోకి రావడానికి తిరుగు బాటు కారణ భూతమయింది..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ






**నిజాంపేట,మే09(సూర్యరేఖ)** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని నిజాంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం నిజాంపేటకు చెందిన వంజరి గీత,కు 26వేలు గర్గుల సుధాకర్ కురూ.16,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.అలాగే చల్మెడ గ్రామంలో బొమ్మెన నాగలక్ష్మి,కి రూ.16 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చప్పేట ముత్యం రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు.నిరుపేదలకు ఆరోగ్యరీత్యా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్ జిట్టి మారుతీ,చల్మెడ ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,శ్రీకాంత్ గౌడ్ రాజునాయక్ ఆలయ డైరెక్టర్లు బాజా రమేష్,సంగెపు నారాయణ బొమ్మన బిక్షపతి,స్వామి,ఆకుల సిద్ధరాములు బాజా నాగరాజు భూమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో భూకబ్జాదారులు





**కామారెడ్డి,మే09(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో విచ్చల విడిగా బుబాకసుర్లు అయోమయం సృష్టిస్తున్నారు.1987లో లేఔట్ చేసి భూమిని అమ్మిన యజమాని,తిరిగి ఈ భూమిని అమ్మ లేదని మళ్ళీ కబ్జాలోకి వాస్తు ప్లాట్ కొన్న యాజమనలను బయబంత్రులకు గురి చేస్తున్నడు.పైసా పైసా కూడబెట్టిన డబ్బులతో ప్లాట్ కోని ఆ డబ్బులతో పిల్లలు పెళ్లిలు చేయాలని,చాలా మంది ప్లాట్లు కొన్నారు.కొందరు చదువు కోసం కొనుగోలు చేశారు. అప్పుడు నేను అమ్మలేదని,మళ్ళీ తిరిగి కబ్జాలకు పాల్పడుతూ ప్లాట్లు హద్దులు చెడిపేసే ప్రయత్నం చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్లాట్ యజమానులు కోరుతూన్నారు.కొందరు క్రింది స్థాయి అధికారులు. భూకబ్జాకారులకు సపోర్ట్ చేయడం మరింత రెచ్చిపోతున్నారు. అలాగే మాజీ ప్రజా ప్రతినిధులు భూకబ్జా గారు అండదండలు అందించడంతో మరింత రెచ్చిపోతున్నారు. దేవునిపల్లెలో ప్లాట్లు అమాయక ప్రజలు జంకుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహా దారులు షబ్బీర్ అలీ,ప్లాట్ యజమానులకు న్యాయం చేయాలని ప్లాట్ యజమానులు కోరుతున్నారు. అలాగే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు అండగా నిలబడలని ప్రజలు కోరుతూన్నారు.

# క్రైస్తవ నాయకులు జెరుషసలేం మత్తయ్యను పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య





**ఉప్పల్,మే 09 (సూర్యరేఖ)** క్రైస్తవ నాయకులు జెరుషలేం మత్తయ్యను తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి,తొలి వైద్య శాఖ మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం పరామర్శించారు ఉప్పల్ టిఎక్స్ హాస్పిటల్‌లో కుడి కాలు శస్త్రచికిత్స (నరములో రక్తం గడ్డ సర్జరీ) చేయించుకొని నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్నారు.హాస్పిటల్ లో మత్తయ్యను కలిసి త్వరగా కోలుకోవాలని,సమాజ సేవలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు.ఉప్పల్ హైదరాబాద్‌లోని టిఎక్స్ ఆసుపత్రిలో సిఇఓ కిషోర్,ఉప్పల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఉప్పల్ క్రిస్టియన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రెవ అగ్రిప్పరాజు,చైర్మన్ గోన ఫిలిప్,రెవ తేజోమయ రెవ ప్రకాష్,బిషప్ భాస్కర్ రెవ అనిల్ జాబెజ్ కందూరి,సిస్టర్ సోఫియా బ్రదర్ కోటి ఆనంద్ శ్రావణ్ తదితరులు బృందంతో కలిసి పరామర్శించారు.

## నగరంలో ఉచిత మెగా వైద్య శిబిరం..




**నిజాంపేట,మే09(సూర్యరేఖ)** మండల పరిధిలో నగరం గ్రామంలో శుక్రవారం మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం వారిచే ఉచిత వైద్య మెగా శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో బీపి,షుగర్ జ్వరము మోకాళ్ల నొప్పులు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు.ఈకార్యక్రమం లో పంచాయతి కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,వైద్యులు బి.సంజీవ్,సంజయ్ రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ మహమూద్,మార్కెటింగ్ ఇంచార్జీ సాయి కుమార్ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో దంచి కొడుతున్న ఎండలు..



**నిజాంపేట,మే09(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం ఎండ తీవ్రత వల్ల ప్రజలు బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది.గత రెండు మూడు రోజులుగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవడంతో వాతావరణం ఒకేసారి చల్లబడడం జరిగింది.వాతావరణంలో మార్పులు రావడం వల్లనే ఎండలు విపరీతంగా వీస్తున్నాయని అధికారులు సూచిస్తున్నారు.మండల కేంద్రంలో 35 నుండి 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.ఉదయం ఉడకపోత సాయంత్రం వర్షంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## విధి నిర్వాణలో వీరమరణం పొందిన వీర జవాన్ వడ్ల శ్రీధర్ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి,మే09(సూర్యరేఖ)** ఆపరేషన్ కగార్ లో భాగంగా ములుగు జిల్లా వాజేడు ప్రాంతంలో కూబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్ పేలుడులో కామారెడ్డి జిల్లా పాల్వంచకి చెందిన జవాన్ వడ్ల శ్రీధర్ వీర మరణం పొందారు. జవాన్ వడ్ల శ్రీధర్ రాష్ట్రానికి అపూర్వమైన సేవలు అందించారు.శ్రీధర్ పార్థివ దేహానికి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంపీ సురేష్ షెట్కార్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్,లు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..."వీర జవాన్లు" దేశానికి గర్వకారణం వడ్ల శ్రీధర్ చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమైనవి అన్నారు. కుటుంబానికి ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు లభించేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.

## కావాల్సినంత పెట్రోల్ ఉంది...

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఇంధనం, ఒఖఉ సరఫరాలు పుష్కలంగా ఉన్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుక్రవారం ప్రకటించింది. "ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కలిగి ఉంది. మా సరఫరా లైన్లు సజావుగా బాగానే పని చేస్తున్నాయి. భయాందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇంధనం, ఒఖఉ అవుట్‌లెట్లు అన్నీ అందుబాటులో ఉన్నాయి" అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపిందిప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళన చెందకుండా ఉండాలని సూచించింది. దీని వల్ల సరఫరా కార్యకలాపాలు సాగించడానికి, అందరికీ నిరంతరాయంగా పెట్రోల్‌ను సరఫరా చేయడానికి సహాయపడుతుందని కంపెనీ నొక్కి చెప్పింది. "ప్రశాంతంగా ఉండటం, అనవసరమైన రద్దీని నివారించండి. మీకు సేవ చేయడంలో సహాయపడండి. ఇది మా సరఫరా లైన్లను సజావుగా ఉండేలా చేస్తుంది. అందరికీ నిరంతరాయంగా పెట్రోల్ లభించేలా చేస్తుంది." అని చీ (గతంలో ట్విట్టర్)లో పోస్ట్‌లో పేర్కొంది.రెండు అణ్వాయుధ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ప్రజలు ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి బారులు తీరుతున్నారు. పెట్రోల్ బంకుల వద్ద క్యూలు ఉంటున?నాయి. ఈ వీడియోలు సోషల్ మీడియా వైరల్ అవుతున్నాయి. దీన్ని చూసిన తర్వాత ఇంధన సంస్థ ఈ ప్రకటన చేసింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (ఖనీఐ) అంతటా తొమ్మిది ప్రదేశాల?లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడి చేసింది. ఈ 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్‌లో అలజడి రేగింది.

# అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలేవి డీ.ఎఫ్.ఓ







**జన్నారం రేంజ్ కలప టెండర్లలో అవకతవకలకు పాల్పడుతున్న అధికారులు..**
**మొన్న కథనం వచ్చిన స్పందించని డిఎఫ్ఓ..**
**కొంతమంది విలేకరులు,అటవీశాఖ అధికారులు స్మగ్లర్లతో కుమ్మక్కు.**
**ఏమి జరిగినా ఉన్నతాధికారుల దృష్టికి రాకుండా సైలెంట్..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే09 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం అటవీశాఖలో అన్ని అవకాతవకలే..అన్న కథనం వచ్చి మూడు రోజులు గడుస్తున్న ఈ విషయంపై ఇప్పటివరకు మంచిర్యాల జిల్లా అటవీ శాఖ అధికారి విచారణ చేపట్టకపోవడం బాధాకరం..ఓ సఫారీ డ్రైవర్ బాగోతంపై స్థానిక అధికారుల మర్మమేమిటి డ్రైవర్ ని వీధుల నుండి తీసివేసిన తర్వాత వాహనం సీజ్ చేయడానికి స్థానిక అధికారులు ఎందుకు వెనుకాడుతున్నారని ఆరోపణాలు వెలువెత్తుతున్నాయి. స్థానిక రేంజర్ లేక కింది స్థాయి అధికారుల బాధ్యత వహించడంతో జన్నారం ఫారెస్ట్ కార్యాలయంలో అన్ని అవకతవకలకే పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలప టెండర్ లో సైతం ఇక్కడ ఉన్నటువంటి దిగువ స్థాయి అధికారి చక్రం తిప్పుతూ ఉన్నత అధికారులకు బురిడీ కొట్టిస్తూ తమ పంతాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. తక్కువ వేలంలో వెళ్లేటటువంటి కలపను ఎక్కువ వేలం చూయించి మిగతా డబ్బులు కొంతమంది అధికారులు పంచుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా ఇండ్లు నిర్మించేటటువంటి వారి దగ్గరికి కలప ఎలా వచ్చిందని విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవకతవకలకు పాల్పడుతున్న సఫారీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఎఫ్ఆర్ఓ సుష్మారావు డిఆర్ఓ తిరుపతిని ఆదేశించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం వెనకాల రహస్యం ఏమిటి అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరి ఆ డ్రైవర్ పై జన్నార అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎఫ్ఆర్ఓ సుష్మారావు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడవలసింది. జన్నారంలో ఎఫ్ఆర్ఓ స్థానికంగా లేకపోవడంతో దిగువ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించడంతో అక్రమాలు జరుగుతున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జన్నారం రేంజ్ కార్యాలయంపై దృష్టి సారించి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి దిగువ స్థాయి అధికారులను వెంటనే సస్పెండ్ చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కొంతమంది విలేకరులు సైతం అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను కాపాడుకోవడానికి ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నట్లు తెలుస్తుంది.

# ఇటుక బట్టీలకు మట్టి తరలింపు పేరిట భూకబ్జాలు

**అక్రమంగా అనుమతులు ఇస్తున్న ఇరిగేషన్ అధికారులు..**
**రాజకీయ నాయకులకు తొత్తుల..లేక రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముడుపోయారా.!**
**కలెక్టర్ స్పందిస్తాలేరని ఆరోపణలు..**





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే09 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలోని వివిధ మండలాలలో చెరువులో మట్టి తీసివేత పేరుతో భూకబ్జాలకు పాల్పడుతున్న రియల్ స్టేట్ వ్యాపారులపై అధికారులకు సమాచారం ఇచ్చిన తమకు తెలిసి తెలియనట్టుగా వ్యవహరిస్తూ డొంక తిరుగుడు సమాధానాలు ఇస్తుంటే మేము ఎవరితో వేడుకోవాలని మత్స్యకారులు,గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చెరువులో నుండి తీసిన మట్టిని పొలాలలో వేసుకోవడానికి అనుమతి ఇవ్వవలసిన అధికారులే అక్రమంగా ఇటుక బట్టీలు నడిపిస్తున్నటువంటి ఇటుక బట్టి యజమానులకు చెరువులో నుండి మట్టి తీసుకుపోవడానికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎలా అనుమతి ఇస్తుందని మత్స్యకారుల సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హాజీపూర్ మండలంలో రెండు రోజుల క్రితం టిప్పర్లలో చెరువు నుండి అక్రమ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తుంటే గ్రామస్తులు అడ్డుకున్న విషయం విధితమే. అసలు ఇటుక బట్టీలు నడపడానికి పర్మిషన్ ఎవరు ఇచ్చారు.అక్రమ ఇటుక బట్టీలు నడుస్తుంటే వ్యవసాయ భూములలో ఉపయోగించేటటువంటి చెరువు మట్టిని ఇరిగేషన్ అధికారులు ఇటుక బట్టి యజమానులకు ఎలా అమ్ముతున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఓవైపు లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఇటిక్యాల చెరువు ఇప్పటికే దాదాపు సగానికి కబ్జాకు గురైనట్టు తెలుస్తుంది. గ్రామస్తుల వివరణ ప్రకారం ఇటిక్యాల చెరువు స్థలంలో సినిమా థియేటర్ ప్రైవేట్ పాఠశాల, లు ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టారు. ముమ్మాటికి ప్రభుత్వ భూమి అధికారులను మజ్జిగ చేసుకుని కబ్జా చేసి సినిమా థియేటర్,ఓ ప్రవేట్ పాఠశాలను నిర్మించుకుని తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. అధికారులు మాత్రం నాది ఏం పోతుందని రియల్ స్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై ఇలాంటి భూకబ్జాలు పాల్పడుతున్న వారికి సహకరిస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకులకు అన్నీ తెలిసినా కానీ పట్టించకపోవడం అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే చెరువులు, శిఖం భూములు కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లు సంపాదిస్తుంటే సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని మత్స్యకారుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, ఇప్పటికైనా కలెక్టర్ దృష్టి సారించి లక్షిపేటలో కబ్జాకు గురవుతున్నటువంటి చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కాపాడాలని కోరారు. ఆక్రమంగా ఇటుక బట్టీలు నడిపిస్తున్నటువంటి ఇటుక బట్టి యజమానులకు చెరువు మట్టిని తీసుకు వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## ఈనెల 16న కురుమ భవనం నిర్మాణానికి భూమి పూజ..

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆహ్వానించిన కురుమ సంఘం ప్రతినిధులు**



**ఉప్పల్,మే09(సూర్యరేఖ)** ఉప్పల్ బీరప్ప గడ్డలో ఈనెల 16వ తేదీ శుక్రవారం కురుమ భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ విశిష్ట అతిథిగా హాజరుకావాలని ఉప్పల్ కురుమ సంఘం ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,ఉప్పల్ జోన్ కురుమ సంఘం కార్యదర్శి కోంద్ర హనుమంతు కురుమ,ఉప్పల్ కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ,సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ,కోశాధికారి శాగా పెంటయ్య కురుమ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మోటే నరసింహ కురుమ,యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం కురుమ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



**ఉప్పల్,మే 09 (సూర్యరేఖ)** ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్,ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు,టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి శుక్రవారం ఉదయం హబ్సిగూడలోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజిరెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నిజాయితీ,నిబద్ధతగల రాజకీయ నేత రాజిరెడ్డి అని పేర్కొన్నారు.ఉప్పల్ ప్రజల గుండెల్లో ఆయన శిరస్థాయిగా నిలబడిపోయారని అన్నారు.ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన రాజిరెడ్డిలో ఎప్పుడు కనబడేదని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటాం..

**మంత్రి పొన్నం ప్రభాకర్**




**కామారెడ్డి,మే09(సూర్యరేఖ)** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వడ్ల శ్రీధర్ కుటుంబానికి అండగా నిలుస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.పోలీసు వడ్ల శ్రీధర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రభుత్వ పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...చర్చల ద్వారా సమస్యలు పరిస్కరించుకోవాలని,హింసా మార్గాన్ని విడనాడాలని ఆయన అన్నారు. మరణించిన శ్రీధర్ కుటుంబానికి రూ.2.17 కోట్ల ఆర్థిక సాయం ప్రభుత్వం నుండి అందినున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,ఎస్పీ రాజేష్ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పోలీసు గౌరవ వందనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రేహౌండ్స్ కమాండర్ ఆపరేషన్ రాఘవెందర్ రెడ్డి,ఓఎస్డీ దయానంద్,అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి,డీఎస్పీ శంకరయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,అదనపు కలెక్టర్ రెవిన్యూ వీ విక్టర్,ఆర్డీవో వీణ,పోలీసు,రెవిన్యూ అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పై యుద్ధంలో విజయం సాధించాలని పూజలు





**ఆపరేషన్ సింధూర్"తో భారతీయుల్లో హర్షం..**

**బుగ్గ ఆలయంలో ప్రత్యేక పూజలు,హెూమం**

**బెల్లంపల్లి,మే09(సూర్యరేఖ)** భారత్ – పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత్ విజయం సాధించాలని,ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కావాలని బెల్లంపల్లిలోని శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు,హెూమం నిర్వహించారు.దేవాలయ కార్యనిర్వహణ అధికారి బాపురెడ్డి,ఆలయ చైర్ పర్సన్ మసాది శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పాల్గొని మాట్లాడారు. పాకిస్తాన్ కు చెందిన లష్కరే తోయిబా,జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తీవ్రవాదులు భారత దేశానికి చెందిన హిందువులను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని అమాయకులను వారి భార్య,కుటుంబ సభ్యుల ముందే విచక్షణ రహితంగా కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు.భర్తల్ని చంపి మహిళల సింధూరాన్ని దూరం చేయడాన్ని ప్రతి భారతీయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. ప్రతీకారం తీర్చుకుంటామని మోడీ హెచ్చరించినట్లుగానే ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ పై యుద్ధం ప్రకటించిందని అన్నారు.ఈ యుద్ధంతో చనిపోయిన కుటుంబాలకు శాంతి కలగాలని కోరుకుంటున్నామని అని తెలిపారు.ఈ యుద్ధంలో భారత్ విజయం సాధించాలని,ఆర్మీ జవాన్లకు భారత సైన్యానికి,దేశ ప్రజలకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకూడదని దేవున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బాపురెడ్డి,ఛైర్పర్సన్ మాసాడీ శ్రీదేవి,శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్,శ్రావణ్ కుమార్,మాజీ సర్పంచ్ వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన ఎంసిపిఐయు నాయకులు



**బెల్లంపల్లి,మే09(సూర్యరేఖ)** బెల్లంపల్లి కొత్త బస్టాండ్ లోని అమరవీరుల స్తూపం వద్ద కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,మాట్లాడుతూ. కామ్రేడ్ భీంరెడ్డి నర్సింహారెడ్డి నేటి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెంలో 1922 మార్చి 15వ తేదీన భీంరెడ్డి రాంరెడ్డి – చొక్కమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు.కామ్రేడ్ బియన్ విద్యార్థి దశలో తన 14వ ఏట తన గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాటి దొరల ఆగడాలు,నైజాం రజాకార్ల దౌర్జన్యాలు చూసి సహించలేక నాటి ఆంధ్రమహాసభ కార్యక్రమాలకు ఆకర్షితులై క్రమక్రమంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేతృత్వం వహించిన ఆరుగురు అగ్రగణ్యులలో ఒకరై యావత్ తెలంగాణ సమాజానికి క్యూబా క్యాస్ట్రోగా మారారన్నారు. నాటి నైజాం,గ్రామాల్లో దొరలు,భూస్వాములు సాగిస్తున్న వెట్టిచాకిరికి,ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలందరినీ చైతన్యం చేసి సాయుధులుగా మలచడంలో,తుపాకీ కాల్చడంలో దొరలను గడగడలాడించి,ఊదర బాంబుల ద్వారా దొర పీచాలను అణిచి వేశారన్నారు.ఎక్కడ అరాచకం ఉంటే అక్కడ ప్రత్యక్షమై వెట్టి మనుషులు,మట్టి మనుషులను పోరాట యోధులుగా తీర్చిదిద్దిన అగ్రశ్రేణి నేత కామ్రేడ్ బియన్,పది లక్షల ఎకరాల భూపంపిణీలో మూడు వేల గ్రామ రాజ్యాల నిర్మాణంలో అగ్రశ్రేణి పాత్ర కామ్రేడ్ బియన్ దిని తెలిపారు. సాయుధ పోరాట సమయంలో మొదట ఆయుధం చేపట్టి విరమణ సమయంలో చివరికి ఆయుధం ఒదిలిన నేత కామ్రేడ్ బియన్,ప్రపంచ విప్లవోద్యమంలో చేగువేరా చెరుగని ముద్ర వేసినట్లుగా తెలంగాణ సాయుధ పోరాటంలోను, పోరాట విరమణ తరువాత సాగిన మహత్తర విప్లవ ఉద్యమాల్లో చెరుగని ముద్ర వేసిన కామ్రేడ్ బియన్ ని అన్నారు.ప్రముఖ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు చుక్క రామయ్య తెలంగాణ క్యాస్ట్రోగా కామ్రేడ్ బియన్ ని అభివర్ణించారు.అంటే బియన్ ఎంత ప్రాముఖ్యత కలిగిన పాత్ర తెలంగాణ సమాజంలో దీన్ని బట్టి విదితం అవుతుందన్నారు.ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం లో తరువాత సిపిఎం పార్టీలో ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ అనేక ప్రజా విజయాలు ప్రజలకు సాధించి పెట్టిన కామ్రేడ్ బియన్ 2 ఎమ్మెల్యే గా మూడు సార్లు ఎంపీగా గెలుపొందిన తీరు చట్ట సభల్లో పీడిత ప్రజా పక్షాన జరిపిన పోరాటం పార్లమెంటు వెలుపల నిర్మించిన అనేక ప్రజా ఉద్యమాలకు కామ్రేడ్ బియన్ నేతృత్వం వహించిన తీరు నేటి తరానికి ఆదర్శం అన్నారు.కమ్యూనిస్టు ఉద్యమం సామాజిక సమస్యను అణిచివేతను గుర్తించటంలో వైఫల్యం కారణంగా అనేక ప్రజా ఉద్యమాలు బలహీన పడినాయని,అందుకు సామాజిక న్యాయం కోసం త్యాగం చేయాలని పిలుపునిచ్చారు.యంసిపిఐ (యు) పోలిట్బ్యూరో సభ్యులుగా అఖిలభారత రైతు నేతగా సూర్యపేట ప్రాంతానికి గోదావరి జలాలు సాధించాలని ప్రజా ఉద్యమం నిర్మించి నాటి ముఖ్యమంత్రిచే తిరుమలగిరిలో శ్రీరాంసాగర్ 2వ దశకు శంకుస్థాపన చేసి గోదావరి జలాలను సాదించారు.నల్గొండలో యూనివర్సిటీ,బీబీనగర్ నుంచి నడికుడ రైల్వేలైన్ సాధన పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు.ఈ లాంటి త్యాగధనుల చరిత్ర భవిష్యత్ తరాలకు అందించటానికి నేటి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని,అందుకు కామ్రేడ్ బియన్ కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని,నల్గొండ యూనివర్సిటీ కిబియన్ పేరు పెట్టాలని,యస్ఆర్ యస్ పి రెండొవ దశకు బియన్ పేరు పెట్టడం ద్వారా తెలంగాణ పోరాట వారసత్వాన్ని గౌరవించిన వారు అవుతారని యంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎంసీపీఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, అఖిలభారత మహిళా సమాఖ్య కార్యదర్శి కాంపల్లి రాధా తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న

**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,మే09(సూర్యరేఖ)** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.శుక్రవారం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన టి.ప్రకాష్ గౌడ్ కి అర్చకులు ఘనస్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకున్న అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని నరసింహ స్వామిని కోరుకున్నానని తెలిపారు.స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**చిలుకానగర్ ఏ.ఈ.వినయ్ కుమార్ రెడ్డి**




**ఉప్పల్,మే09(సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మతుల కారణంగా ఈ నెల 10వ తేదీ శనివారం చిల్కానగర్ ఏఈ పరిధిలోని బాలాజీ హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ చిలుక నగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో నార్త్ బాలాజీ హిల్స్,రాజశేఖర్ కాలనీ,బాలాజీ హిల్స్, సూర్య హిల్స్,నవోదయ కాలనీ,తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సూర్యహిల్స్ లీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ.వివరించారు.ఆ సమయంలో ఈదయ్యనగర్ కాలనీ,న్యూహెమా నగర్ కాలనీ,కుమ్మరి కుంటపద్మావతి కాలనీ వెస్ట్ బాలాజీహిల్స్,న్యూ రాంనగర్,మాక్డోల్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.విద్యుత్ వినియోగారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏ.ఈ.విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలి..




**మెహిదీపట్నం,మే 09(సూర్యరేఖ)** ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ కార్పొరేటర్ భోహినీ దర్శన్ ప్రజాలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పటు చేసిన సమావేశంలో దర్శన్ మాట్లాడుతూ..భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో భారత సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ప్రతి ఒక్కరూ నిలచి బలపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని భోహినీ దర్శన్ కోరారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అధికారుల నిర్లక్ష్యం కనబడుతోంది..

**తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలి..**

**దేవర శ్రీనివాస్.**



**మెహిదీపట్నం,మే 09(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు సెంటర్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాద్యక్షులు దేవర శ్రీనివాస్ దుయ్యబట్టారు.ఈ సందర్భంగా నివాస కార్యాలయంలో ఏర్పటు చేసిన సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అధికారుల నిర్లక్ష్యం కనబడుతున్నదని అనారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీసం గన్నీ సంచులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించేందుకు లారీలు లేక నానాయాతన పడుతున్నారని,తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి ప్రముఖుల నివాళులు





**అంతిమయాత్రలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు..**
**బండారి వ్యవసాయ క్షేత్రంలో ముగిసిన అంతక్రియలు..**

**ఉప్పల్,మే 09 (సూర్యరేఖ)** ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు టిటిడి బోర్డు మాజీ సభ్యుడు,సంఘ సేవకుడు బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు హబ్సిగూడలోని ఆయన నివాసంలో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డికి నివాళులు అర్పించిన వారిలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు మల్లారెడ్డి,సుధీర్ రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావు,బిజెపి నాయకులు తుళ్ళ వీరేందర్ గౌడ్, మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బిక్షపతి యాదవ్ ప్రభాకర్,మాజీ ఎమ్మెల్సీలు మహమూద్ అలీ,ఎగ్గే మల్లేశం రాచకొండ సిపి సుధీర్ బాబు తదితరులు రాజిరెడ్డికి నివాళులర్పించారు. అంతిమయాత్ర హబ్సిగూడలోని ఆయన నివాసం నుండి మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమై చీర్యాల వ్యవసాయ క్షేత్రం వరకు కొనసాగింది. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు అభిమానులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అంతక్రియలు కీసర సమీపంలోని చీర్యాల గ్రామం బండారి వ్యవసాయ క్షేత్రంలో అంతక్రియలు జరిగాయి. కడసారిగా ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు పెద్దాయన మరణం తీరని లోటని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష వివాహ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు





**బెల్లంపల్లి,మే09 (సూర్యరేఖ)** పెద్దపల్లి బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష వివాహ వేడుకలు హైదరాబాదులోని ఫోర్త్ స్టేట్ లో ఘనంగా నిర్వహించారు.వివాహ వేడుకల్లో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులు ఉస్మాన్ బృందం హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా రమేష్,చెన్నూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,తదంతరం డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ. బెల్లంపల్లిలో తాజ్ బాబా సేవాసమితి ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తుంది.త్వరలోనే జిఆర్ ఫౌండేషన్ ఆర్ కెపి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తాను చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో తాజ్ బాబా సేవాసమితి సభ్యులు ఎండి హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను హరించడం సరికాదు

**జర్నలిస్టులపై దాడి అమానుషం.**




**రాజేంద్రనగర్,మే09(సూర్యరేఖ)** సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో సోదాలు నిర్వహించడం ఆయనపై దాడి చేయడం అమానుషమని పాత్రికేయులు నిరసన వ్యక్తం చేసారు.పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఎలాంటి వారెంటు లేకుండా దాడులు చేయటాన్ని రాజేంద్రనగర్ జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు.చర్యలు అప్రజాస్వామికమని నియంతృత్వ పోకడలతో కూడిన పాలన అని పాత్రికేయులు నిరసన వ్యక్తం చేశారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ టియూడబ్ల్యూజే ఐజెయు అధ్యక్షుడు మేకల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని బుద్వేల్ బాబుజగ్జీవన్ రామ్ చౌరస్తాలో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై ఏపీ పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.పత్రికా స్వేచ్ఛను కాల రాసేందుకు ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రెస్ క్లబ్ నాయకులు తప్పుపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ చర్యపై న్యాయ వ్యవస్థ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించాలని కోరారు.తనిఖీల పేరుతో వ్యక్తిగతమైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్యగా ప్రెస్ క్లబ్ నేతలు అభివర్ణించారు. నిజాలను నిర్భయంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లే స్వేచ్ఛ పత్రికలకు ఉందని గుర్తించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మండల స్థాయి నుంచి పై స్థాయి వారెవరికి ఎదురు కావద్దని ఆకాంక్షించారు. తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దురుద్దేశంతో అక్రమ పోలీసు కేసులు నమోదు చేయించడం,వారి వ్యక్తిగత వ్యాపారాలు ఇళ్లపై దాడులు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. అనుమతి లేకుండా సామాన్య పౌరుల ఇంట్లోకి సైతం చర్చకు వెళ్లే అర్హత ఎవరికీ లేదనే విషయం గమనించాలన్నారు.ఈ కార్యక్రమంలో అప్పారెడ్డి గూడెం భీమయ్య, మెక్కొండ ప్రేమ్ రాజ్,వర్కాల చందు,సుజీవన్ రెడ్డి, నరసింహ శివచరణ్ గౌడ్ సందీప్,వినయ్,శ్రీకాంత్, గణేష్ కృష్ణ బాబురావు రాజేందర్ రెడ్డి,దొంతిరెడ్డి పాపిరెడ్డి సత్యంగౌడ్ విజయ్ కుమార్,గద్దె యాదగిరి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ ఆలీని కలిసిన రవాణాశాఖ అధికారులు



**కామారెడ్డి,మే09(సూర్యరేఖ)** రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,తెలంగాణ ప్రభుత్వం సలహా దారులు షబ్బీర్ ఆలీని శుక్రవారం రవాణాశాఖ అదికారులు మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు.రహదారి భద్రతను పెంపొందించడానికి కృషి చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అన్నారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ పొన్నం ప్రభాకర్,జహీరాబాద్ ఎంపీ సురేష్,షట్కర్, లను సన్మానించరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత ఇలియాస్ అలీ,ఆయన తనయుడు షోహబ్,స్టోర్ స్కిల్‌లో ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో సరస్వతీ మాత విగ్రహం ఆవిష్కరణ..



**రాజేంద్రనగర్,మే09(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో శుక్రవారం సరస్వతీ మాత విగ్రహాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ.సిహెచ్ విద్యాసాగర్ ఆవిష్కరించారు.రిటైర్డ్ ప్రొఫెసర్ రాచా బత్తుల శ్రీహరిబాబు దంపతుల సహకారంతో నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లోని ప్రధాన ద్వారం ఎదురుగా ఏర్పాటు చేసిన సరస్వతీ మాత విగ్రహం వద్ద శ్రీహరి బాబు దంపతులు పూజలు నిర్వహించారు.విగ్రహ ఏర్పాటుకు సహకరించిన శ్రీహరి బాబు దంపతులను రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,విశ్వవిద్యాలయ గ్రంథ పాలకుడు డా. వివేకవర్ధన్,సహాయ గ్రంథ పాలకుడు డాక్టర్ ఎన్.పి రవికుమార్ తో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ మేనేజ్మెంట్ కేంద్రం ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు..

**ఎయిర్‌పోర్టు సిబ్బంది,ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు**



**శంషాబాద్,మే09(సూర్యరేఖ)** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది.శుక్రవారం ఈ మెయిల్ రావడంతో..ఎయిర్‌పోర్టు అధికారులు,సీఐఎస్ఎఫ్ బలగాలు,స్థానిక పోలీసులు,బాంబు స్క్వాడ్ కలిసి ఎయిర్‌పోర్టుతో పాటు పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.విస్తృత తనిఖీల అనంతరం ఎలాంటి బాంబులు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు.దీంతో ఎయిర్‌పోర్టు సిబ్బంది, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.ఎయిర్‌పోర్టు అడ్మినిస్ట్రేటివ్ వింగ్‌కు చెందిన అఫిషియల్ ఈమెయిల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బాంబులు పెట్టామని,ఏ క్షణమైనా పేల్చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. ఇక మెయిల్‌లో టెర్రర్ స్లీపర్ సెల్‌గా సదరు వ్యక్తి పేర్కొన్నాడు.విస్తృత తనిఖీల అనంతరం బాంబులు ఎయిర్‌పోర్టులో లేవని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మొత్తానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు.సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద నిఘా పెంచారు.డేగ కళ్లతో సీఐఎస్ఎఫ్ బలగాలు విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నాయి.శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్,ఎస్బీ పోలీసుల సమన్వయంతో భద్రతను పర్యవేక్షిస్తున్నారుఎయిర్‌పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్,మే09(సూర్యరేఖ)** మైలార్ దేవుపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సబ్ స్టేషన్ పరిధిలోని అయేషాకాలనీ,అలీనగర్, అహమ్మద్ నగర్,కింగ్స్ అవెన్యూ,యూసఫ్ గుల్షన్ కాలనీ,పల్లె చెరువు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు క్రిస్టల్ టౌన్,రెహమత్ కాలనీ, మైలార్ దేవుపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు మైలార్ దేవుపల్లి విలేజ్,ప్రగతి కాలనీ,బృందావన్ కాలనీ సాయిబాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం పది గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



**నార్సింగిలో..**

నార్సింగి విద్యుత్ సెక్షన్లో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు.శ్రీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు గండిపేట,శ్రీనగర్,గ్రే హోమ్స్,బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు బృందావన్ కాలనీ, వీరభద్ర ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వీరభద్ర టెంపుల్,గ్రేహోమ్స్,ఈఐపిఎల్,మార్కెట్ యార్డ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని సాయిబాబా టెంపుల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగున్నర నుండి ఐదు గంటల వరకు గిరిగడ్డ,నార్సింగి గ్రామం,ముప్ప విల్లాస్ ముప్ప అలేఖ్య,పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ,ఇవివీ కాలనీ,పయనీర్ కాలనీ,వెంకటేశ్వరకాలనీ,వట్టి నాగులపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో జిఎంఆర్ ఖానాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుండి 9:30 వరకు ఖానాపూర్,ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ఇబ్రహీంబాగ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ఉస్మాన్సాగర్ విద్యుత్ లీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు నుండి మూడున్నర గంటల వరకు రాందేవ్ గూడ,ఇబ్రహీంబాగ్,నార్సింగి రోడ్డు తారామతి బారాదారి ప్రధాన రహదారి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

**శివరాంపల్లిలో..**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు సులేమాన్ నగర్,చింతల్ మెట్,పహాడి ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**ఇబ్రహీంబాగ్ లో..**

మణికొండ విద్యుత్ సేడు పరిధిలో శనివారం ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు కేపిఆర్ కాలనీ,మణికొండ గార్డెన్,సుందర్ గార్డెన్ ఆంధ్ర బ్యాంక్ ప్రాంతం,పోచమ్మకాలనీ,9 బార్ ప్రాంతం, లాంకో ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 3 నుండి 13 వరకు,లక్ష్మీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు లక్ష్మీ నగర్,సత్యమ్మ గార్డెన్,మర్రి చెట్టు సర్కిల్,ఫ్రెండ్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భాగ్యలక్ష్మి కాలనీ, హుడాకాలనీ,ఫ్రెండ్స్ కాలనీ,తులిప్ గార్డెన్ లాలమ్మ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు సెక్రటేరియట్ కాలనీ,లాలమ్మ గార్డెన్,బతుకమ్మ పార్క్,న్యూ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22,25, విలేజ్ పాయింట్స్,సెక్రటేరియట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అల్కాపూర్ సెక్టర్ 2ఎ,బి,సి,డి,సెకరెటరీ కాలనీ,ఆదిత్య ఫోర్టు విల్లాస్, క్రిన్స్ విల్లాస్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి నాలుగు గంటల వరకు క్రిన్స్ విల్లాస్,నెమలి నగర్,పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు నుండి నాలుగున్నర వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1,2,సెక్టార్ 2ఏబిసి,ఆదిత్య ఫోర్ట్ విల్లాస్ శివాలయం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహీంబాద్ విద్యుత్తు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# మరో సామాజిక విప్లవం

చరిత్ర అన్ని వేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది. కారల్ మార్క్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే. 19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం, 20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం, ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు, ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం. ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కులగణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్సి, ఎస్టిల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి బిపి కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బిసి కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణనలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణనలో కులగణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది. జనగణనలో కులగణనకై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చినా కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుందని తోసిపుచ్చుతూ వచ్చింది. భాషా ప్రయోక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో భాష ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష ప్రయోక్త రాష్ట్రాల చరిత్రలు దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడా సంభవించలేదని చెప్పవచ్చు. అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడుకట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే.అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, కులగణన చేయడం జనగణనలో కులగణనకు మొదటిమెట్టుగా చెప్పవచ్చు. ఎన్డిఎ ప్రభుత్వం జనగణనలో కులగణనను వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది, ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డిఎంకె, ఎస్పి, ఆర్జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది.

కులగణన చేయడమే కాదు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిదే. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణనకు వాగ్దానం చేయడం, రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం, బిసి సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కులగణన జరగడం, విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి. 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం బిసి సంఘాలు ఢిల్లీలో 'జంతర్ మంతర్' వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండోచ్చు. కర్ణాటక, తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలోపడి ఉండవచ్చు.



బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు. 'ఒక వ్యక్తికి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార, సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక, ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక, ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి. సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించనినాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు. ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ వర్గాలైన బిపి ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూర లేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన, ఆర్థిక అసమానతలు, ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై దేశవ్యాప్తంగా బిసిలందరూ అసంతృప్తితో ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తగ్గడం, రానున్న బీహార్, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణనలో కులగణననే ప్రధాన ప్రచారాంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్గా వస్తున్న జనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు. జనగణనలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు. రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బిసి సమాజం నిశితంగా గమనించాలి. జనగణనలో కులగణన చేస్తే సరిపోదు. కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్థకత చేకూరుతుంది. రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.


## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి..

### నివాళులర్పించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్




**ఉప్పల్,మే09(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసనసభ్యులు బండారి రాజిరెడ్డి స్వర్గస్తులయ్యారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ వారి సతీమణి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్,లు వారి నివాసంలో పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ...2004 సంవత్సరంలో నేను రాజకీయాల్లోకి బండారి రాజిరెడ్డి ద్వారానే వచ్చానని గుర్తు చేశారు.బండారి రాజిరెడ్డి కాప్రా మున్సిపాలిటీ చైర్మన్ గా అదేవిదంగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యునిగా,టిటిడి బోర్డు మెంబర్గా ఏనలేని సేవలందించారని కొనియాడారు. నిజాయితీకి మారుపేరు బండారి రాజారెడ్డి అని కొనియాడారు.

## గురు పీఠానికి సెంచరీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విరాళం అందజేత..



**శివంపేట,మే 09 (సూర్యరేఖ)** శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ గూడూర్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీదత్తాత్రేయ మహాస్వామి శ్రీషిరిడి సాయిబాబా పంచవటి దేవాలయాలలో జూన్ 3,4, 5వ తేదీలలో జరుగబోయే దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి తన వంతు సహాయంగా హైదరాబాదులోని సెంచరీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్ రూ.51 వేల విరాళాన్ని అందజేశారు.వేణుగోపాల్ కుటుంబ సభ్యులను ఆ దత్తాత్రేయ మహాస్వామి,శషిరిడి సాయి నాధులు సదా రక్షించాలని వారందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ దత్తాత్రేయ స్వామి షిరిడి సాయినాధుని శ్రీ గురు పీఠం తరఫున ప్రార్థిస్తున్నాం.విరాళాన్ని అందించిన డాక్టర్ వేణుగోపాల్ గారిని శ్రీగురు పీఠం సభ్యులందరూ అభినందించారు.

## చెరుకు శ్రీనివాస్ రెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..



**చేగుంటమే09(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి అర్పిత రెడ్డి,ల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ రెడ్డిపల్లి తాడెం వెంగళ్ రావు,తాంద్ర విజయపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ కాశబోయిన మహేశ్,ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల ఫిషర్మెన్ సోమ వెంకటేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సోలిపేట ప్రసాద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలు అంతా సిద్ధం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రపంచ సుందరి పోటీలకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. మే 09 శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం లో వైభవంగా ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. మిస్ వరల్డ్ సంస్థతో కలిసి తెలంగాణ ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది. విదేశీ ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించడంతో రాష్ట్ర ఖ్యాతిని మరింత పెంచే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ దేశాల సుందరీమణులతో పాటు అంతర్జాతీయ మీడియా ఫోకస్ కూడా ఇక్కడ ఉండడంతో భాగ్యనగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు అధికారులు.మిల్ వరల్డ్ పోటీల నిర్వహణద్వారా రాష్ట్ర ప్రతిష్టను పెంచడంతో పాటూ పెట్టుబడుల ఆకర్షణకు అందాల పోటీలు వినియోగించు కోవాలని భావిస్తోంది తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం. అందుకే వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతో పెట్టుబ డుల సాధన, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భావిస్తోంది.మే 10 నుంచి 31 వరకు ఈవెంట్ కొనసాగు తుంది. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని.. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని సైబరాబాద్ జాయింట్ అఖ గజారావ్ భూపాల్ వెల్లడించారు. వారికి కేటాయించిన హోటల్స్ దగ్గర కూడా భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అతిథులు ఉండే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా పెట్టామన్నారు. అనుమతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని, తెలంగాణలో చాలా ప్రదేశాలను ప్రత్యేక అతిథులు సందర్శిస్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్లు ఉండవని స్పష్టం చేశారు. అఓ , గవర్నర్,




మంత్రులు, ఎఎఖ, ఎఎఎఖలకు ప్రోటోకాల్ ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ప్రత్యేక ఫోర్స్ తప్పించామని తెలిపారు. మే 31న జరగనున్న మిస్ వరల్డ్ ఫైనల్స్ కి సంబంధించి కూడా భద్రతా పరమైన చర్యలు చేపట్టామని అఖ గజారావ్ భూపాల్ పేర్కొన్నారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటికే 100 మందికి పైగా సుందరీమణులు హైదరాబాద్ చేరుకున్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్‌కు చెందిన ప్రతినిధులు, సహాయకులు ఇప్పటికే వచ్చేశారు. రానున్న రెండు రోజుల్లో వివిధ దేశాల నుంచి మరింతమంది ప్రతినిధులు నగరానికి రానున్నారు. పోటీలకోసం సిద్ధమైన గచ్చిబౌలి స్టేడియంలో గురువారం రిహార్సల్స్ ఉత్సాహంగా సాగాయ్. నగరంలో వివిధ ప్రాంతాల్లో జరిగే ఈ వేడుకలను వీక్షించే అవకాశం సామాన్యులకు కల్పిస్తోంది ప్రభుత్వం. ఈ మేరకు టూరిజం వెబ్‌సైట్ లో రిజిస్టర్ చేసుకోవచ్చని సూచించింది. పోటీల జరిగే ఒక్కో కేంద్రంలో వెయ్యి మంది సామాన్యులు వీక్షించేందుకు అవకాశం కల్పిస్తున్నారు మరోవైపు వివిధ దేశాలకు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ మే16న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రిని సందర్శించనున్నారు. ఈమేరకు జిల్లా పిల్లల మర్రిలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. 750 సంవత్సరాల చరిత్రఉన్న పిల్లల మర్రి చెట్టు, పురావస్తు మ్యూజియం, రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని అందగత్తెలు సందర్శించనున్నారు.

# అంబటి రాయుడుకు వార్నింగ్

**హైదరాబాద్ :** భారత్, పాకిస్థాన్ మధ్య భీకర దాడులు జరుగుతున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి కౌంటర్?గా భారత్ ఆపరేషన్ సిందూర్?తో ప్రతీకారం తీర్చుకోగా.. ఆపరేషన్ సిందూర్?కు కౌంటర్?గా భారత్ పై పాక్ దాడులకు పాల్పడింది. పాక్ దాడులను భారత త్రివిధ దళాలు ఎక్కడికక్కడ తిప్పికొట్టాయి. ప్రాణాలు ఫణంగా భారత జవాన్లు వీరోచితంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో భారత జవాన్ల ధీరత్వాన్ని యావత్ దేశమే కొనియాడుతోంది. జవాన్ల ధైర్యసాహసాలను పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు చేసిన ట్వీట్ తీవ్ర వివాదస్పదంగా మారింది. పాక్ దాడులకు భారత్ అంతే ధీటుగా సమాధానం ఇస్తోన్న వేళ.. 'కన్నుకు కన్ను సమాధానం కాదు' అంటూ రాయుడు చేసిన ట్వీట్ దుమారం రేపుతోంది. 'కన్నుకు కన్ను తీసుకుంటే ప్రపంచమంతా గుడ్డిదవుతుంది' అని రాయుడి చేసిన ట్వీట్‌పై నెటిజన్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతు న్నారు. ఇదిలా ఉండగానే.. "న్యాయం జరగాలి కానీ మానవత్వాన్ని మరచిపోకూడదు. దేశాన్ని ప్రేమిస్తున్నప్పటికీ గుండెల్లో దయ ఉండాలి" అని మరో ట్వీట్ చేసి అగ్నికి ఆజ్యం పోశాడు. రాయుడు ట్వీట్లు చూసి ఆగ్రహంతో రగిలిపోతున్న నెటిజన్లు.. అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకుంటున్న ఉగ్రవాదులపై జాలి, దయ ఏంటంటూ మండిపడుతున్నారు. నరరూప రాక్షసులు ఉగ్రవాదులపై జాలి, దయ చూపిస్తూ.. సైనికుల త్యాగాలను కించపర్చేలా మాట్లాడుతోన్న అంబటి రాయుడిపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. 'ఒరేయ్ అంబటి రాయుడు.. నువ్వు పాకిస్తాన్ వెళ్లిపో' అని కొందరు.. 'వీడిని జనసేన నుంచి తరిమేయండి పవన్ కల్యాణ్ గారు" అని ఇంకొందరు కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. ఎప్పుడో ఏదో ఒక ఇష్యూతో వార్తల్లో ఉండటం రాయుడికి అలవాటేనని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. కాగా, క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత అంబటి రాయుడు పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇచ్చిన



సంగతి తెలిసిందే. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో ప్రస్తుతం రాయుడు కొనసాగుతున్నాడు. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకార మవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించ మని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు-"జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలాని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# జిల్లాలో సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు

**నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస బాల పెల్లి పి.ఎ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న తార్పలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగిత్యాల రూరల్ మండలంలో బాల పల్లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు పంపుతున్నామని,రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల రూరల్ మండల తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్

**కోరుట్ల, :** ఓ అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి ప్రాణభిక్ష పెట్టి జగిత్యాల జిల్లా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ వైద్యులు, ఉద్యోగులు, రోగి బంధువులు, మిత్రులు అభినందించారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని రేని ఎమర్జెన్సీ ఒ క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అని వైద్యులు చెప్పడంతో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను సంప్రదించారు. స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం సమాచారం ఫోన్ చేయగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు. సొంతింటి వాళ్ళకే ఆపదలో ఆడుకునేందుకు ఆలోచించే ఈ రోజుల్లో ఒక్కక్షణం ఆలోచించకుండా అరుదుగా దొరికే ×ఓ నెగటివ్ రక్తం అవసరం అని చెప్పగానే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజనీకర్ రెడ్డి, విద్యుత్ ఉద్యోగులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.

## కావాల్సినంత పెట్రోల్ ఉంది...




**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఇంధనం, ఒఖఉ సరఫరాలు పుష్కలంగా ఉన్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుక్రవారం ప్రకటించింది. "ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కలిగి ఉంది. మా సరఫరా లైన్లు సజావుగా బాగానే పని చేస్తున్నాయి. భయాందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇంధనం, ఒఖఉ అవుట్‌లెట్లు అన్నీ అందుబాటులో ఉన్నాయి" అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపిందిప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళన చెందకుండా ఉండాలని సూచించింది. దీని వల్ల సరఫరా కార్యకలాపాలు సాగించడానికి, అందరికీ నిరంతరాయంగా పెట్రోల్‌ను సరఫరా చేయడానికి సహాయపడుతుందని కంపెనీ నొక్కి చెప్పింది. "ప్రశాంతంగా ఉండటం, అనవసరమైన రద్దీని నివారించండి. మీకు సేవ చేయడంలో సహాయపడండి. ఇది మా సరఫరా లైన్లను సజావుగా ఉండేలా చేస్తుంది. అందరికీ నిరంతరాయంగా పెట్రోల్ లభించేలా చేస్తుంది." అని చీ (గతంలో ట్విట్టర్)లో పోస్ట్‌లో పేర్కొంది.రెండు అణ్వాయుధ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ప్రజలు ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి బారులు తీరుతున్నారు. పెట్రోల్ బంకుల వద్ద క్యూలు ఉంటున?నాయి. ఈ వీడియోలు సోషల్ మీడియా వైరల్ అవుతున్నాయి. దీన్ని చూసిన తర్వాత ఇంధన సంస్థ ఈ ప్రకటన చేసింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (ఖనీఐ) అంతటా తొమ్మిది ప్రదేశాల?లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడి చేసింది. ఈ 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్‌లో అలజడి రేగింది.

## అమరులైన వారికి పరిహారం ఎంతో తెలుసా

**హైదరాబాద్ :** భారత సైన్యంలో అగ్నివీర్‌గా పనిచేస్తూ అమరుడైన సైనికుడి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుంది. అయితే ఇది సాధారణ జవాన్ అమరుడైతే వచ్చే సొమ్ము కంటే తక్కువగా ఉంటుంది. అయితే జీవిత బీమా, ఎక్స్‌గ్రేషియా, సర్వీసులో మిగిలి ఉన్న కాలానికి సంబంధించిన జీతం, సేవా నిధి ప్యాకేజీ, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ బ్యాటిల్ క్యాజువాలిటీ ఫండ్ నుంచి అదనపు సహాయం, తక్షణ ఆర్థిక సహాయం వంటివి ఆ అగ్నివీర్ కుటుంబానికి అందుతాయి. అయితే ఇవన్నీ కలిపితే సుమారు రూ. 1 కోటి నుంచి రూ. 1.5 కోట్ల వరకు పరిహారం అందుతుందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.పాకిస్తాన్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్‌లో భారత్, పాక్ మధ్య జరిగిన కాల్పుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గడ్డం తాండ పంచాయతీలోని కళ్లితండాకు చెందిన మురళీ నాయక్ అనే అగ్నివీర్ అమరుడయ్యాడు. సాధారణంగా భారత త్రివిధ దళాల్లో సైనికులుగా పనిచేస్తూ.. విధి నిర్వహణలో శత్రువులతో పోరాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారికి.. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ రకాల పరిహారం, సహాయం, అవార్డులు వంటివి లభిస్తాయి. అయితే కొన్నేళ్ల కింద కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం.. భారత త్రివిధ దళాల్లో చేరేవారి కోసం అగ్నివీర్ అనే పథకాన్ని తీసుకువచ్చింది. ఈ అగ్నివీర్ పథకం కింద భారత సైన్యంలో చేరే జవాన్లు కేవలం 4 ఏళ్ల పాటు మాత్రమే సేవలు అందిస్తారు. ఆ తర్వాత అందులో 25 శాతం మందిని మాత్రమే తీసుకుని.. మిగిలిన వారిని పక్కనపెడతారు. ఒకవేళ విధుల్లో ఉన్న అగ్నివీర్ అమరుడైతే ఎలాంటి సహాయం అందుతుంది అనేది ఈ స్టోరీలో చూద్దాం.భారత సైన్యంలో అగ్నివీర్ పథకం కింద చేరిన సైనికుడు సర్వీసులో అమరుడైతే.. వారి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతోపాటు వివిధ రూపాల్లో అండగా నిలుస్తుంది. అమరుడైన అగ్నివీర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు పలు కీలక గైడ్‌లైన్స్‌ను కేంద్రం రూపొందించింది.

**జీవిత బీమా:**

అగ్నివీర్‌గా చేరిన ప్రతీ సైనికుడికి రూ. 48 లక్షల విలువైన జీవిత బీమా కల్పిస్తారు. ఒకవేళ సర్వీసులో అగ్నివీర్ మరణిస్తే ఆ మొత్తం వారి కుటుంబ సభ్యులకు అందిస్తారు. ఈ జీవిత బీమా ప్రీమియంను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ జీవిత బీమా అనేది శిక్షణలో ఉన్నప్పుడైనా, యుద్ధంలో అయినా, సహజ మరణానికి అయినా వర్తిస్తుంది.విధి నిర్వహణలో భాగంగా అమరుడైన అగ్నివీర్ కుటుంబానికి అదనంగా రూ. 44 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తారు. ఇది జీవిత బీమాకు సంబంధం లేకుండా అగ్నివీర్ కుటుంబానికి అందే అదనపు ఆర్థిక సహాయం.

## రేవంత్ రెడ్డి లాంటి దివాళా కోరు మాటలు ఏవరూ మాట్లాడలేదు

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో స్వర్గీయ డిసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహాన్ని బీఆర్ఎస్ వర్కింగ్



ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆవిష్కరించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్రెడ్డి, రేగా కాంతారావు , వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, కొండబాల కోటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు హజరయ్యారు. తల్లాడ మండలంలోని మిట్టపల్లి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లలాడారు. కీ శే రాయల శేషగిరిరావు విగ్రహా ఆవిష్కరణ కు నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. ధాన్యం కొనుగోలు జరగడం లేదు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. 17 నెలల్లో జిల్లాకు ఏం జరిగిందో ప్రజలు ఆలోచన చేయాలి. కేసీఆర్ ప్రజల కోసం సీతారామా ప్రాజెక్ట్ తెస్తే ఆ నీళ్ళు నెత్తిన జల్లుకునారు కానీ ప్రజలకు ఏమి చేయలేదు. ఉప ముఖ్యమంత్రి భట్టి అఫిడవిట్, నోట్ లు అబద్ధపు హామీలు అన్ని ఇచ్చాడు. తప్పకుండా ఇచ్చిన హామీని 100 రోజుల్లో చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. కేసీఆర్ కిట్ అనే పథకం అద్భుతమైన పథకం. కాంగ్రెస్ వచ్చాక ఆ పథకం ఎత్తేశారని అన్నారు. రైతు బంధు గురించి ఆనాడు రెండు పంటలకు ఇస్తావా? అని అడిగిన రేవంత్ నేడు ఒక్క పంటకి కూడా ఇవ్వడం లేదు. రైతు రుణమాఫీ లేదు, షాది ముబారక్ లేదు. వాళ్ళు చెప్పిన ఏ హామీ అయినా నెరవేర్చరా? మార్పు బాగుందా? మార్పు కావాలని జిల్లా మొత్తం కాంగ్రెస్ కి ఓటేశారు. కాంగ్రెస్ ను నమ్మి మంచి మంచి నాయకులను ఓడగొట్టారు. 10 ఏళ్ల పాలన చేసిన కేసీఆర్ ను కాదన కాంగ్రెస్ విసిరిన ఆనందమైన వలలో చిక్కుకున్నారు. 6 గ్యారెంటీలు కాకుండా 420 హామీలు ఇచ్చారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూసా. ఎవరూ కూడా రేవంత్ రెడ్డి లాంటి దివాళా కోరు మాటలు మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే దొంగలాగా చూస్తున్నారంటున్నా రేవంత్.. దొంగను దొంగాలగే చూస్తారు కదా. డిల్లీ లో అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు. అపాయింట్మెంట్ ఇస్తే చెప్పులు ఎత్తుకుపోతాడని అంటున్నారు. జూన్ జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారని తెలుస్తుంది. ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ప్రజల్లో ఉండాలి. ఉప ఎన్నిక లో బి ఆర్ ఎస్ సత్తా ఏంటో చాటాలి. డిల్లీ పార్టీలను నమ్మొద్దు అని కేసీఆర్ చిలక్కి చెప్పినట్టు చెప్పారు.

# బిజినెస్

## మళ్లీ షాకిచ్చిన బంగారం



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

## కియా నుంచి కారెన్స్ క్లావిస్




దక్షిణ కొరియా ఆటో మొబైల్ దిగ్గజం కియా.. తన పాపులర్ కారు కారెన్స్‌లో ప్రీమియం వెర్షన్ 'కారెన్స్ క్లావిస్'ను గురువారం ఆవిష్కరించింది. భారత్ నుంచే అంతర్జాతీయ మార్కెట్లోకి ఈ కారును విడుదల చేసినట్లు కియా ఇండియా హెడ్ హర్దీప్ సింగ్ బ్రార్ వెల్లడించారు. దేశీయ మార్కెట్లో ఎంపీవీ, ఎస్‌యూవీ 7 సీట్ల విభాగాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త మోడల్‌ను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రీమియం ఫీచర్లు, మూడు వరుసల్లో సీటింగ్ సహా మరికొన్ని ప్రత్యేకమైన ఫీచర్లతో కారెన్స్ క్లావిసను రూపొందించినట్లు ఆయన తెలిపారు. మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్స్‌తో పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో ఈ కారు అందుబాటులో ఉండనుంది. ఈ కారు బుకింగ్స్‌ను కియా ఇప్పటికే ప్రారంభించగా ధరను మాత్రం నెలాఖరులో ప్రకటించనుంది. కారెన్స్ విడుదల చేసిన మూడేళ్లలోనే 2 లక్షల యూనిట్లను విక్రయించినట్లు కియా ఇండియా ఎండీ, సీఈఓ గ్వాంగు లీ తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ సరఫరాపై క్లారిటీ ఇచ్చిన ఇండియన్ ఆయిల్!








ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. దేశవ్యాప్తంగా ఇంధనం, ఎల్‌పీజీ సరఫరాలు స్థిరంగా ఉన్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుక్రవారం ప్రజలకు తెలిపింది. ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కలిగి ఉందని, మా సరఫరా లైన్లు సజావుగా పనిచేస్తున్నాయని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇంధనం, ఎల్‌పీజీ తమ అన్ని అవుట్‌లెట్లలో తక్షణమే అందుబాటులో ఉన్నాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. ప్రశాంతంగా ఉండటం, అనవసరమైన రద్దీని నివారించడం ద్వారా మీకు మెరుగ్గా సేవ చేయడంలో మాకు సహాయపడండని తెలిపింది. ఇది మా సరఫరా లైన్లను సజావుగా నడుపుతూనే ఉంటుంది. అందరికీ అంతరాయం లేకుండా ఇంధన ప్రాప్యతను నిర్ధారిస్తుందని తెలిపింది. ఈ మేరకు తన ఙ ఖాతాలో ఒక పోస్ట్‌లో పేర్కొంది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు ఇంధనం నిల్వ చేసుకోవడానికి పరుగెత్తడంతో పెట్రోల్ బంకుల వద్ద పొడవైన క్యూలు ఉన్నట్లు సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేశారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా తొమ్మిది ప్రదేశాలలో ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని సమన్వయంతో క్షిపణి దాడి చేసిన ' ఆపరేషన్ సిందూర్ ' ద్వారా ఈ భయాందోళనలు చెలరేగాయి. పానిక్ బైయింగ్: బుధవారం పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో విస్తృతంగా భయాందోళనలు నెలకొన్నట్లు నివేదించింది. ఇక్కడ నివాసితులు ఇంధనం, అవసరమైన సామాగ్రిని నిల్వ చేసుకోవడానికి పరుగెత్తారు. స్థానిక పెట్రోల్ పంప్ యజమానిని ఉటంకిస్తూ హిందూస్తాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, పెరుగుతున్న ప్రజల ఆందోళన మధ్య ఇంధన అమ్మకాలు మూడు రెట్లు పెరిగాయి.

# మార్కెట్లలో ఉద్రిక్తతల భయాలు

భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లలో ఆందోళన ను రేకిత్తించాయి. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు బదులుగా పాక్ భారత్‌లోని సరిహ ద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు పాల్పడు తోందనే రిపోర్టులు మార్కెట్ ్లలో ప్రతికూలతను పెంచాయి. మరోవైపు భారత సైన్యం దాడుల్లో లాహౌర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమై నట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాలు దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడిని పెంచాయి. ముఖ్యంగా చివరి గంటలో అమ్మకాల వెల్లువ చోటు చేసుకోవడంతో గురువారం బిఎస్ ఇ సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం పతనమై 80,334.81కి పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం నష్టంతో 24,273.80 వద్ద ముగిసింది. నిఫ్టీలో మిడ్‌క్యాప్ 100 సూచీ 1.95 శాతం, స్మాల్‌క్యాప్ 1.43 శాతం చొప్పున పతనమ య్యాయి. నిఫ్టీలో ఐటి, మీడియా రంగాలు మిగితా అన్నీ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఆటో, ఎనర్జీ, ఎఫ్ఎంసిజి, రియాల్టీ, లోహ, ఫార్మా, ఆయిల్ అండ్‌గ్యాస్ తదితర రంగాలు 1 శాతం పైగా నష్టపోయాయి. సెన్సెక్స్30లో 26 సూచీలు నేల చూపులు చూశాయి. యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, టైటన్ షేర్లు స్వల్పంగా పెరిగాయి. ఎటర్నల్ (జొమాటో) 3.97 శాతం, ఎంఅండ్ఎం 3.36 శాతం, బజాజ్ ఫిన్ 2.19 శాతం, మారుతి సుజుకి 2.04 శాతం, టాటా స్టీల్ 2.19 శాతం చొప్పున అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. భారత వైమానిక దాడుల దెబ్బకు పాకిస్థాన్ మార్కెట్లు కుప్పకూలాయి. బుధవారం సెషన్‌లో నూ భారీ నష్టాలు చవి చూసిన కెఎస్ఇ-30 సూ చీ గురువారం మరో 7.2 శాతం పతనమయ్యిం ది.



కరాచీ సమీపంలో భారత సైనిక బలగాలు విరుచుకుపడ్డాయన్న సమాచారం వ్యాపించడం తో అరగంట పాటు ట్రేడింగ్‌ను నిలిపివేశారు.

# ఐపీఎల్‌కు వారం రోజులు బ్రేక్.. త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటన!




భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల ప్రభావం ఐపీఎల్ 18వ సీజన్‌పై పడింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్ధాంతరంగా ఆపేసిన బీసీసీఐ.. మెగా టోర్నీని నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. అయితే.. శుక్రవారం మధ్యాహ్నం మరో ప్రకటనలో వారం రోజుల పాటు ఐపీఎల్ మ్యాచ్‌లకు బ్రేక్ ఇస్తున్నట్టు బీసీసీఐ వివరించింది. అనంతరం పరిస్థితులను బట్టి.. ప్రభుత్వ ఆదేశాలను బట్టి లీగ్ కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించాడు. ధర్మశాలలో పంజాబ్, ఢిల్లీ మ్యాచ్‌ను రద్దు చేసిన బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసింది. అప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనకుంటే ఫ్రాంచైజీ యజమానులతో మాట్లాడి టోర్నీ నిర్వహణపై ఓ నిర్ణయానికి రానుంది బీసీసీఐ. ప్రస్తుతానికైతే ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం రోజులకు వాయిదా వేశాం. బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్, ఐపీఎల్ జట్ల యజమానులతో మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆ తర్వాత మిగతా 16 మ్యాచ్‌ల షెడ్యూల్‌పై త్వరలోనే ప్రకటన వెలువరిస్తాం. ఫ్రాంచైజీ యజమానులు, బ్రాడ్‌క్యాస్టింగ్, స్పాన్సర్‌షిప్ సంస్థలతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం. మాకు భారత సైన్యంపై పూర్తి విశ్వాసం ఉంది. అయితే.. అందరి భద్రతను దృష్టిలో పెట్టుకొని ఐపీఎల్ మ్యాచ్‌లను వారానికి వాయిదా వేశాం అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.

### ఎలాంటి ఆదేశాలు రాలేదు

ఐపీఎల్ వాయిదా గురించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఛైర్మన్ అరుణ్ ధుమాల్ చెప్పాడు. 'ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశ సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులను గమనిస్తున్నాం. పరిస్థితులు కాస్త ఉద్రిక్తంగానే ఉన్నాయి. కానీ ఇప్పటివరకూ మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. అయితే.. ఆటగాళ్లు, సహాయక సిబ్బందిని తరలించడం కష్టమైన పని. అందుకే.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు, మీడియా, బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటాం' అని అరుణ్ వెల్లడించాడు.

## శ్రీకాంత్‌కు షాక్.. సెమీఫైనల్లో యువ షట్లర్లు

తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత యువషట్లర్లు అదరగొట్టారు. ఆయుష్ శెట్టి ఉన్నాతి హుడాలు తమ తమ విభాగాల్లో అద్భుత విజయంతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. తద్వారా పతకానికి అడుగు దూరంలో నిలిచారిద్దరు. 20 ఏళ్ల ఆయుష్ సంచలన ఆటతో సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌కు చెక్ పెట్టడం గమనార్హం. శుక్రవారం మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో హుంగ్ యీ టింగ్ కడదాకా పోరాడినా ఉన్నాతి ధాటికి చేతులెత్తేసింది. తొలి రౌండ్ నుంచి దూకుడుగా ఆడుతున్న ఉన్నాతి క్వార్టర్స్‌లోనూ చెలరేగింది. స్థానిక క్రీడాకారిణి అయిన హుంగ్‌కు ముచ్చెమటలు పట్టించింది. 52 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో భారత షట్లర్ 21-8, 19-21, 21-19తో జయభేరి మోగించింది. తదుపరి రౌండ్‌లో ఈ 17 ఏళ్ల సంచలనం జపాన్‌కు చెందిన తొమొకా మియజకీని ఢీ కొట్టనుంది.




### శ్రీకాంత్‌కు ఝలక్


పురుషుల సింగిల్స్‌లో 20 ఏళ్ల ఆయుశ్ అద్భుతమై చేశాడనాలి. అతడు ఏకంగా భారత సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌ను ఇంటికి పంపాడు. తొలి సెట్ నుంచే శ్రీకాంత్‌పై ఆధిపత్యం చెలాయించిన ఆయుష్.. 21-16, 15-21, 21-17తో మ్యాచ్ గెలుచుకున్నాడు. సెమీస్‌లో ఈ యంగ్‌స్టర్‌కు కఠిన సవాల్ ఎదురుకానుంది. చౌ థియెన్ చెన్(చైనీస్ తైపీ), మోహ్ జకీ ఉబైదిల్లాహ్(ఇండోనేషియా) మ్యాచ్ విజేతతో అతడు తలపడనున్నాడు.

# స్పోర్ట్స్

## శ్రీలంకను చిత్తు చేసిన సౌతాఫ్రికా



సొంతగడ్డపై జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌లో శ్రీలంకకు మరో పరాభావం ఎదురైంది. శుక్రవారం కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి పాలైంది. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 9 వికెట్ల నష్టానికి 315 పరుగుల భారీ స్కోర్ చేసింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో అన్నేరీ డెర్క్సెన్(104) అద్భుతమైన సెంచరీతో చెలరేగగా.. క్లోయ్ ట్రయాన్(74), లారా వోల్వార్డ్(33), బ్రిట్స్(38), నాడిన్ డి క్లెర్క్(32) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. లంక బౌలర్లలో దేవ్మీ విహంగా ఐదు వికెట్లు పడగొట్టగా.. ఆతపట్టు, మనుడి నానాయక్కర తలా వికెట్ సాధించారు. అనంతరం 316 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 42.5 ఓవర్లలో 239 పరుగులకు ఆలౌటైంది. లంక బ్యాటర్లలో చామరి ఆతపట్టు(52) టాప్ స్కోరర్‌గా నిలవగా.. అనుష్క సంజీవని(43), హర్షితా సమరవిక్రమ(33), పెరీరా(30) రాణించారు. సఫారీ బౌలర్లలో క్లోయ్ ట్రయాన్ ఐదు వికెట్లతో చెలరేగింది. అందులో ఓ హ్యాట్రిక్ కూడా ఉంది. ఆమెతో పాటు ఖాఖా రెండు, శేష్నీ నాయుడు, స్మిత్ తలా వికెట్ సాధించారు. ఇక మే 11(ఆదివారం) జరగనున్న ఫైనల్ పోరులో భారత్-శ్రీలంక జట్లు తలపడనున్నాయి.



## రౌడీ హీరో బర్త్ డే స్పెషల్..
## వీడి14 ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు తన 36న పుట్టినరోజుని జరుపుకుంటున్నారు. ఇక విజయ్ బర్త్డే కానుకగా ఆయన నటిస్తున్న సినిమాల్లో నుంచి అప్డేట్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కింగ్డమ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల కాగా.. తాజాగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ వీడి14కి సంబంధించి బర్త్డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది చిత్రయూనిట్. అయితే ఈ పోస్టర్‌లో విజయ్ ముఖాన్ని చూపించలేదు. ఒక దేవుడి విగ్రహం ముందు విజయ్ ధ్యానం చేస్తున్నట్లుగా ఉంది. కేవలం వీపు భాగాన్ని మాత్రమే చూపించారు. ఈ పోస్టర్‌లో విజయ్ కండల తిరిగిన శరీరంతో ఆకట్టుకుంటున్నాడు. దీంతో ఈ పోస్టర్ క్షణాల్లో వైరల్ అవ్వగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. శ్యామ్ సింగరాయ్ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించబోతుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో 1854 – 1878 మధ్య కాలంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందనుంది. దీంట్లో విజయ్ ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి. ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించబోతున్నట్లు సమాచారం.

### నాని-సుజీత్ మూవీకి లైన్ క్లియర్..
## టైటిల్ కూడా ఫిక్స్ అయినట్టేనా?



నేచురల్ స్టార్ నాని వరుస సక్సెస్‌లతో దూసుకుపోతున్నాడు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన కోర్టు చిత్రం మంచి విజయం సాధించింది. ఇక నటుడిగా హిట్ 3తో పెద్ద సక్సెస్ సాధించాడు. ఇక ఇప్పుడు ది ప్యారడైజ్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీతోను పెద్ద హిట్ కొడతాడని భావిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అభిమానులు భారీ అంచనాలు అయితే ఉన్నాయి. రియలిస్టిక్ డ్రామాగా ఈ మూవీతో సరికొత్త చరిత్ర సృష్టిస్తాడని అంటున్నారు. అయితే లైనప్ చాల పెద్దగానే ఉన్నట్టు తెలుస్తుంది. నానికి చాలా కాలం క్రితమే సుజీత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాల్సి ఉంది. అయితే సుజిత్.. పవన్ కళ్యాణ్‌తో ఓజీ చేస్తుండగా , ఈ ప్రాజెక్ట్ చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉంది. రాజకీయాల్లో పవన్ బిజీగా ఉండటంతో మధ్యలో షూటింగ్ నిలిచినా, రీసెంట్ గా ఆయన డేట్స్ ఇచ్చి మరల సెట్స్ పైకి వచ్చారు. ఓజీ వచ్చే ఆగస్టు–సెప్టెంబర్ లో విడుదల కానుందని తెలుస్తుంది. ఆ తర్వాత సుజీత్ పూర్తి స్థాయిలో నాని ప్రాజెక్ట్ పై ఫోకస్ చేయనున్నాడు. దసరా తర్వాత ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమవు తాయని, వచ్చే ఏడాది ప్రారంభంలో షూటింగ్ మొదలవుతుందని టాక్ వినిపిస్తోంది. నాని రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా 2027లో రిలీజ్ అవుతుందని చెప్పడం మనం చూశాం. ఈ ప్రాజెక్ట్ కు బ్లడీ రోమియో అనే టైటిల్ ను ఫిక్స్ చేశారని ఇప్పటికే ఫిల్మ్ నగర్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహించిన హిట్ సినిమాతో ఇప్పటికే రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టారు నాని. ఇప్పుడు ప్యారడైజ్ మూవీ సెట్స్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా భారీ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.




## 'కింగ్డమ్'కి పోటీగా మనోజ్ మినీ మల్టీస్టారర్

కొన్నిరోజుల క్రితం మంచు ఫ్యామిలీలో గొడవలు జరిగాయి. ప్రస్తుతం అంతా సైలెంట్ గా ఉన్నారు. ?అయితే వివాదం నడుస్తున్న టైంలో కన్నప్ప గురించి మనోజ్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తన సినిమాకు భయపడే విష్ణు 'కన్నప్ప' వాయిదా వేశాడని చెప్పుకొచ్చాడు. అసలు విషయానికొస్తే.. ఏప్రిల్ 25న వస్తుందనుకున్న కన్నప్ప సినిమాని జూన్ 27కి వాయిదా వేశారు. ఇదే టైంలో మంచు మనోజ్ 'భైరవం' కూడా చాలారోజులుగా వాయిదా పడుతూ వస్తోంది. లెక్క ప్రకారం గత డిసెంబరులోనే రిలీజ్ ప్లాన్ చేశారు. మరి ఓటీటీ డీల్ కుదరకపోవడమే, మరేదైనా కారణాలు తెలియదు గానీ రిలీజ్ లేటు చేస్తూ వచ్చారు. ఫైనల్ గా ఇప్పుడు కొత్త విడుదల తేదీని ప్రకటించారు. మే 30న థియేటర్లలోకి వస్తామని పోస్టర్ రిలీజ్ చేశారు. అంటే మనోజ్ ఆశపడ్డట్లు ఈసారి అన్న విష్ణు 'కన్నప్ప'తో పోటీ పెట్టుకోలేదు. అదే టైంలో విజయ్ దేవరకొండ 'కింగ్డమ్'కి పోటీగా బరిలో నిలిచారు. మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మినీ మల్టీస్టారర్ కి విజయ్ కనకమేడల దర్శకుడు.

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత..
## అప్రమత్తంగా ఉండాలని రాజమౌళి విజ్ఞప్తి



భారత్ – పాకిస్తాన్ దేశల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, భారత సైన్యానికి తన మద్దతును తెలియజేస్తూ దేశ ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్నిచ్చారు. దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న సాయుధ బలగాలను ఆయన ప్రశంసించారు. ఈ సున్నితమైన సమయంలో ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. "మన దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న ధైర్యవంతులైన మన భారతీయ సాయుధ బలగాలకు వందనం. వారి ధైర్యం స్ఫూర్తితో, శాంతి మరియు ఐక్యతతో కూడిన భవిష్యత్తును నిర్మించడానికి మనం ఒక దేశంగా కలిసి నిలబడదాం. మీరు భారత సైన్యం యొక్క కదలికలను చూసినట్లయితే, వారి ఫోటోలను లేదా వీడియోలను తీయవద్దు. వాటిని షేర్ చేయవద్దు. ఇలా చేయడం వలన మీరు శత్రువుకు సహాయం చేస్తున్న ప్రమాదం ఉంది. ధృవీకరించని వార్తలు లేదా పుకార్లను ఫార్వర్డ్ చేయడం ఆపండి. మీరు శబ్దం సృష్టించాలని శత్రువు కోరుకుంటున్నాడు. ప్రశాంతంగా, అప్రమత్తంగా, సానుకూలంగా ఉండండి. విజయం మనదే, అని రాజమైళి రాసుకోచ్చాడు. సినిమాల విషయానికొస్తే, రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో కలిసి 'ఎస్ఎస్ఎంబీ29 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. రచయిత విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తున్నాడు.



### థగ్ లైఫ్' ఈవెంట్ వాయిదా..
## ఇది వేడుకల సమయం కాదు

కమల్ హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్'. మే 16న ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో జరగాల్సి ఉంది. అయితే, భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కమల్ హాసన్ ప్రకటించారు. ఇలాంటి సమయంలో భారత పౌరలకు ఇబ్బంది కలిగించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 'ఆర్ట్ కెన్ వెయిట్.. ఇండియా కమ్స్ ఫస్ట్' అనే శీర్షికతో కమల్ హాసన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'మన దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, మే 16న జరగాల్సిన 'థగ్ లైఫ్' ఆడియో విడుదలను వాయిదా వేస్తున్నాం. తిరిగి షెడ్యూల్ వివరాలను తెలుపుతాము. మన సైనికులు మన మాతృభూమి రక్షణలో అచంచలమైన ధైర్యంతో ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తున్నారు. ఇది నిశ్శబ్ద సంఘీభావం కోసం నిర్ణయం తీసుకున్నాం. వేడుకలకు ఇదీ సరైన సమయం కాదని నేను నమ్ముతున్నాను. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తాం' అని ఆయన పంచుకున్నారు. 'నాయగన్' (1987) వంటి హిట్ మూవీ తర్వాత 38 సంవత్సరాలకు మళ్లీ కమల్ హాసన్– మణిరత్నం కాంబినేషన్‌లో 'థగ్ లైఫ్' సినిమా వస్తుంది. శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్యా లక్ష్మి, జోజు జార్జ్, అభిరామి, నాజర్ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్, ఆర్. మహేంద్రన్, శివ అనంత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 5న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతదర్శకుడిగా, రవి కె. చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,